


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

J V NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -82 ఆదివారం 1 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి



- కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు
- కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లు
- నోటీసులపై 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా
- ఎపికి అనుకూలంగా రేవంత్ మౌనం
- నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, **మే31(జర్నలిస్ట్ వార్త):** కసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. మిగతా 2లో...

# ప్రపంచ సుందరి

## థాయ్‌లాండ్ యువతి ఓపల్ సుచాత



- మిస్ వరల్డ్ 2025 విజేతగా థాయ్‌లాండ్ యువతి ఓపల్ సుచాత
- ఓపల్ సుచాతకు కిరీటాన్ని అలంకరించిన మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా
- ఇది 72వ ప్రపంచ సుందరి పోటీ
- ఫస్ట్ రన్నరప్‌గా మిస్ పోలెండ్, సెకండ్ రన్నరప్‌గా మిస్ పోలాండ్
- మూడో రన్నరప్‌గా నిలిచిన మిస్ మార్టినిక్

హైదరాబాద్ **మే31(జర్నలిస్ట్ వార్త):** ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే మిస్ వరల్డ్ అందాల పోటీల్లో ఈ ఏడాది థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత చువాంగ్ విజేతగా నిలిచారు. తన పేరును ప్రకటించగానే ఓపల్ సుచాత భావోద్వేగానికి లోనయ్యారు. 2025 సంవత్సరానికి గాను ప్రపంచ సుందరి కిరీటాన్ని ఆమె కైవసం చేసుకున్నారు. మిస్ వరల్డ్ పోటీల్లో 108 దేశాలకు చెందిన కంటెస్టెంట్‌లు పాల్గొన్నారు.గత సంవత్సరం (2024) మిస్ వరల్డ్‌గా నిలిచిన క్రిస్టినా పిజ్కోవా, 72వ ప్రపంచ సుందరి ఓపల్ సుచాత చువాంగ్‌కు సంప్రదాయబద్ధంగా కిరీటాన్ని అలంకరించి, శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 2లో...





## తెలంగాణ ఫస్ట్ మావిధానం

- దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు
- తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం
- ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కెటిఆర్



2లో.

## గోశాలల అభివృద్ధికి ప్రత్యేక కమిటీ

- అత్యాధునిక గోశాలల ఏర్పాటుకు సీఎం రేవంత్ ఆదేశం
- రంగారెడ్డి జిల్లా ఎంకేపల్లి డిజైన్లకు త్వరలో ఆమోదం
- గోశాలల ఏర్పాటుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- తొలి విడతలో వర్సిటీలు, ఆలయ భూముల్లో నిర్మాణాలు
- కనీసం 50 ఎకరాల్లో స్వేచ్ఛగా తిరిగేలా వసతులు
- నిర్వహణలో ధార్మిక సంస్థల భాగస్వామ్యంపై పరిశీలన

హైదరాబాద్, **మే31(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునిక సదుపాయాలతో కూడిన గోశాలలను ఏర్పాటు చేసేందుకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోవుల సంరక్షణ, నిర్వహణ మెరుగుపరిచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధమిగతాది 2లో...



## నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం

- పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం
- ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పాం
- భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ
- రాణి అహల్యాబాయి 300వ జయంతి వేడుకల్లో ప్రధాని



2లో.

## అంగన్‌వాడీలకు ప్రభుత్వం తీపి కబురు

హైదరాబాద్, **మే31(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో ఉన్న అంగన్‌వాడీలకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు పదవీ విరమణ వయస్సును పెంచుతూ జీఓ జారీ చేసింది. ఈ మేరకు శనివారం రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంపుతో పాటు, పదవీ విరమణ వయస్సు 65 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. ప్రస్తుతం అంగన్‌వాడీ టీచర్ల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ. లక్ష ఉండగా తాజా ఉత్తర్వుల్లో దానిని రూ. 2 లక్షలకు పెంచింది. అంగన్‌వాడీ హెల్పర్లకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ. 50వేలు ఉండగా దాన్ని రూ. లక్షకు ప్రభుత్వం పెంచింది. అంగన్‌వాడీ సిబ్బంది పదవీ విరమణ వయస్సు 65 సంవత్సరాలు కాగా, వివిధ కారణాలతో 60 ఏళ్లు దాటిన తరువాత విఆర్ఎస్ తీసుకునే టీచర్లు, హెల్పర్లకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ వర్తింపచేయనున్నట్లు ప్రభుత్వం ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది.




## తరలించని ధాన్యం పై విచారణ

### జర్నలిస్ట్ వార్తకథనానికి స్పందన



**పర్వతగిరి/మే31(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని రావూరు గ్రామంలో ధాన్యం కాంటాలు జరిగిన తరలించకుండా నిర్లక్ష్యం వహించిన ఘటనపై అధికారులు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టారు. కాంటాలు జరిగిన ఈ ధాన్యాన్ని మిల్లులకు తరలించకుండా నిర్లక్ష్యం వహించిన ఘటనపై 'జర్నలిస్టు వార్త' దినపత్రికలో శనివారం కథనం ప్రచురితం అయింది. దీంతో ఐకెపి సిసి కాంతయ్య ఏఈఓ చందూలాల్ విచారణ చేపట్టారు. రైతుకు చెందిన ధాన్యం పూర్తిగా తడవడంతో కొద్దిరోజులపాటు తరలింపులో ఆలస్యం జరిగిందని, అనంతరం ఇతర రైస్ మిల్లుకు కేటాయించడంలో తాత్సారం ఏర్పడిదాని అన్నారు. ప్రస్తుతం వర్షాలు సీజన్లో లారీల కొరత వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు వాహనాలు ఏర్పాటు చేసుకుంటే ట్రాన్స్పోర్టర్ ద్వారా చెల్లించే విధంగా చూస్తామని వారు అన్నారు. వీలైనంత త్వరగా ధాన్యాన్ని తరలించే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నిర్వాహకులు ప్రమీల వివోఏ రాణి అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు లో నిర్లక్ష్యం

-రోడ్డుపై ధాన్యం తరలించాలని రైతు వేడుకోలు



**పర్వతగిరి/మే30(జర్నలిస్ట్ వార్త):** గత 15 రోజుల క్రితం కాంటా లు చేసిన ధాన్యం తరలింపు లో ఐకేపీ నిర్వాహకులు, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, రోడ్డుపై ధాన్యం బస్తాలతో ఇబ్బందులు పడుతున్నామని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే... మండలంలోని రావూరు గ్రామంలో నోముల రమేష్ అనే రైతు తన ధాన్యాన్ని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో పోశాడు. కాగా, చాలా రోజుల తర్వాత ధాన్యం కాంటాలు పెట్టారని, కాంటా పెట్టి 15 రోజులు గడుస్తున్నా ధాన్యాన్ని తరలించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. తనకు చెందిన ధాన్యం 180 బస్తాలు కాగా, 100 బస్తాలను పాఠశాల ఆవరణలో, మిగతా 80 బస్తాలను రోడ్డుపై కవర్లు కప్పి ఉంచినట్లు తెలిపాడు. కొనుగోలు కేంద్రం లో అందరి ధాన్యాన్ని తరలించారని, తన ఒక్కడి ధాన్యాన్ని మాత్రమే ఆపివేయడం లో అంతర్యం ఏంటని ప్రశ్నిస్తున్నాడు. వర్షం వల్ల బస్తాలు తడిసే ప్రమాదం ఉందని, అధికారులు స్పందించి బస్తాలను తరలించాలని





# గోశాలల అభివృద్ధికి ప్రత్యేక కమిటీ

**(మొదటి పేజి తరువాయి)**

ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, గోశాలల ఏర్పాటుకు సంబంధించి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలని ఆయన సూచించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన గోశాలకు సంబంధించిన డిజైన్లను రాబోయే నాలుగైదు రోజుల్లోగా ఖరారు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదిత కమిటీ, గోశాలల ఏర్పాటుకు సంబంధించిన అన్ని అంశాలపై లోతైన అధ్యయనం చేసి, నిర్దేశిత గడువులోగా సమగ్రమైన, పూర్తిస్థాయి ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తొలి విడతలో భాగంగా, పశుసంవర్ధక, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలలు, అలాగే దేవాలయాలకు చెందిన అందుబాటులో ఉన్న భూముల్లో ఈ ఆధునిక గోశాలలను ఏర్పాటు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. నిర్మించబోయే గోశాలలు కేవలం గోవులను ఇరుకు ప్రదేశాల్లో బంధించినట్లుగా ఉండరాదని, అవి స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా, అన్ని రకాల అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుకోసం, ప్రతి గోశాలను కనీసం 50 ఎకరాల విశాలమైన స్థలంలో ఏర్పాటు చేసేలా అనువైన భూములను గుర్తించాలని ఆయన ఆదేశించారు. అంతేకాకుండా, ఈ గోశాలల సమర్థవంతమైన నిర్వహణ కోసం ధార్మిక సంస్థలు, సేవా సంఘాలను భాగస్వాములను చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం

'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదులే కాకుండా, వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత్ ప్రపంచానికి స్పష్టం చేసిందని ప్రధాని పేర్కొన్నారు. ఆ సమయంలో భారతీయ మహిళల శక్తిసామర్థ్యాలను ప్రపంచమంతా చూసిందని ఆయన గుర్తుచేశారు. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం, భారత సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ దాడులు జరిపినప్పుడు, అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని బీఎస్ఎఫ్ మహిళా బృందం అఖ్నూర్‌లోని ఫార్వర్డ్ పోస్టుల వద్ద మూడు రోజుల పాటు వీరోచితంగా పోరాడిందని ప్రధాని కొనియాడారు. "మన సంప్రదాయంలో 'సిందూర్' 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గామ్‌లో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే చూడలేదు, మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయం" అని వ్యాఖ్యానించారు.

# బిఆర్ఎస్ నుంచే విలీన ప్రయత్నాలు

## కేంద్రమంత్రి బండి సంజయ్

ఉమ్మడి కరీంనగర్:కల్వకుంట్ల ఆర్ట్ పతాకంపై కాంగ్రెస్ దర్శకత్వం లో కల్వకుంట్ల కవిత ప్రధాన పాత్రధారిగా 'చార్ పత్తా' సినిమా ను నడుస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సం జయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కవిత అరెస్టు కాకుండా చూడ డం కోసం బిఆర్ఎస్ పార్టీ నేతలే బిజెపిలో విలీనం కోసం ప్రయత్నించారు. అయితే వారిని మా దగ్గరి కూడా రానివ్వలేదు అని బండిసంజయ్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా, చొప్పదండి నియోజవర్గం, కరీంనగర్‌లో ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ..బిఆర్ఎస్, కాంగ్రెస్ నడిపే సినిమాలో కెసిఆర్‌ను జోకర్‌గా మార్చారని ఎద్దేవా చేశారు. కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు ఏమైనా మేలు జరుగుతుందా? అని మీడియా కూడా ఆలోచించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి మేలు కలిగించని ఇలాంటి డ్రామాలతో సాధించేదేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, దీనిపై ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో ఉండటంతో వాళ్ల దృష్టిని మళ్లించేందుకు ఇట్లాంటి ఎత్తుగడ వేస్తోందని విమర్శించారు. పంటలకు మద్దతు ధర పెంచుతూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2014లో ఇచ్చిన హామీని మోదీ నెరవేరుస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే ఈ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను (ఎంఎస్‌పి) పెంచుతూ నిర్ణయం తీసుకున్నారని అన్నారు.'తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసిందని, యాసంగి వడ్లకు సంబంధించి రైతులు ఎన్ని బాధలు పడ్డరో కళ్లారా చూసినం' అని అన్నారు. వానలతో పండించిన పంట కొను గోలు కేంద్రాల్లో తడిసిపోతుంటే కనీసం టార్పాలిన్లు కూడా ఇయ్యకుండా రైతులను వేధించారని ఆవేదన వ్యకం చేశారు. 'తాలు, తడిసిన వడ్లని సాకు చూపుతూ క్వింటాలుకు పది కిలోలదాకా కటింగ్ చేసి రైతులను దోచుకున్నరు. ఇగ బోనస్ పైసలిస్తమన్నరు. ఇంతవరకు నయాపైసా ఇయ్యలేదదు. అసలు వడ్ల కొనుగోలు పైసలే ఇంతవరకు రాలేదని రైతులంతా మొత్తుకుంటున్నరు' అని అన్నారు. రైతుల విషయంలో కెసిఆర్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని మండిపడ్డారు. 6 గ్యారంటీలపై చర్చ జరుగుతుంటే ఏదో ఒక అంశాన్ని తెరపైకి తీసుకొస్తున్నరు. కాళేశ్వ రం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫాంహౌస్, ఫార్ములా ఈ రేసు కేసుల విషయంలో కెసిఆర్, కెటిఆర్‌లను అరెస్ట్ చేస్తామని చెప్పి మాట తప్పారని మండిపడ్డారు. కాంగ్రెస్‌పై ప్రజలకు నమ్మకం పూర్తిగా పో యిందన్నారు. ఢిల్లీకి పోయి మూటలు అప్పగించడం తప్ప కాంగ్రెసోళ్లతో ఏదీ చేతగాదని తేలిపోయిందని ఎద్దేవా చేశారు.

# పోరాటంలో నష్టం జరగడం సాధారణమే

## జెట్స్ కూలిపోవడం ముఖ్యమైన విషయం కాదు

## వెంటనే వ్యూహాన్ని మార్చి పైచేయి సాధించాం

## ఎయిర్ నష్టాలపై చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్

న్యూఢిల్లీ **మే31(జర్నలిస్ట్ వార్త)**:ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత్ కొన్ని ఎయిర్ నష్టాలను చవిచూసినట్లు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ శనివారం అంగీకరించారు. అయితే, భారత్‌కి చెందిన 6 ఫైటర్ జెట్స్‌ని కూల్చేశామనే పాకిస్తాన్ వాదనల్ని మాత్రం ఆయన తిరస్కరించారు. అవి పూర్తిగా తప్పు అని చెప్పారు. తొలిసారిగా, సైన్యం భారత్ కొన్ని విమానాలు కోల్పోయినట్లు ధ్రువీకరించింది. పాకిస్తాన్‌తో జరిగిన ఘర్షణల్లో మొదటి రోజు ఎయిర్ నష్టాలను చవిచూసిన తర్వాత భారత్ తన వ్యూహాలను మార్చుకుందని, మూడు రోజుల తర్వాత పొరుగువారు కాల్పుల విరమణ ప్రకటించే ముందు నిర్ణయాత్మక ఆధిక్యాన్ని స్థాపించిందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు. బ్లూమ్‌బెర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చౌహాన్ మాట్లాడుతూ.. జెట్స్ కూలిపోవడం ముఖ్యమైన విషయం కాదని, అవి ఎలా, ఎందుకు కూలిపోయాయన్నదే ముఖ్యమని చెప్పారు. తద్వారా సైన్యం తన వ్యూహాలను మెరుగు పరుచుకుని మళ్లీ దాడి చేయగలదని చెప్పారు. మే మొదటి వారంలో ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత్ యుద్ధవిమానాలను కోల్పోయిందా అనే ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. మంచి విషయం ఏంటంటే, మేము చేసిన వ్యూహాత్మక తప్పులను అర్థం చేసుకున్నాము, సరిదిద్దుకున్నాము, రెండో రోజుల్లో తర్వాత దాడిని మళ్లీ అమలు చేశాము. మేము మా అన్ని యుద్ధవిమానాలను సుదూర లక్ష్యాల వైపు నడిపామని అన్నారు. మే 7, 8, 10 తేదీల్లో పాకిస్తాన్ లోకి వెళ్లి వారి వైమానిక స్థావరాలపై ఖచ్చితమైన దాడులు నిర్వహించామని, మే 10న అన్ని రకాల ఆయుధాలతో అన్ని రకాల విమానాలను దాడులు చేశాయని చెప్పారు. అయితే, ఘర్షణ సమయంలో పాకిస్తాన్‌కి చైనా నుంచి వాస్తవ సహాయం లభించలేదని వెల్లడించారు. పాక్‌తో ఘర్షణ ఆగిపోయినప్పటికీ, మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ ఖచ్చితంగా నిర్ణయాత్మకంగా స్పందిస్తుందని ఆయన చెప్పారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ప్రస్తుతం ఆసియా-పసిఫిక్ భద్రతా శిఖరాగ్ర సమావేశమైన షాంగ్రిలా డైలాగ్‌కు హాజరవుతూ సింగపూర్‌లో ఉన్నారు. దీనికి ముందు, మే 11న జరిగిన మీడియా సమావేశంలో భారత వైమానిక దళం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎయిర్ ఆపరేషన్స్, ఎయిర్ మార్షల్ ఎకె భారతి, ఆపరేషన్ సిందూర్ సమయంలో విమాన నష్టాల గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, 'పోరాటంలో నష్టాలు ఒక భాగం' అని పేర్కొన్నారు, అయితే అన్ని ఐఎఎఫ్ పైలట్లు సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చారని ధృవీకరించారు. ఇదే విషయంపై భారత వాయుసేనలో డైరెక్టర్ జనరల్ ఎయిర్ మార్షల్ ఏకే భారతీ గతంలోనే స్పందించారు. నష్టం జరగడమనేది పోరాటంలో భాగమేనన్నారు. అయితే, వాయుసేన పైలట్లందరూ సురక్షితంగా తిరిగి వచ్చారని చెప్పారు. తాత్కాలిక కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత ఆపరేషన్ సిందూర్‌పై సాయుధ దళాలు ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఎయిర్ మార్షల్ ఈ విధంగా స్పందించిన సంగతి తెలిసిందే.

# ప్రపంచ సుందరి థాయ్‌లాండ్ యువతి ఓపల్ సుచాత

**(మొదటి పేజి తరువాయి)**

ఈ ప్రతిష్టాత్మక పోటీలో పోలెండ్ దేశానికి చెందిన యువతులు రెండు ప్రధాన స్థానాల్లో నిలవడం గమనార్హం. ఫస్ట్ రన్నర్ అప్‌గా మిస్ పోలెండ్ నిలవగా, సెకండ్ రన్నర్ అప్‌గా మిస్ పోలాండ్ నిలిచారు. మూడో రన్నర్ అప్‌గా మిస్ మార్టినిక్ నిలిచారు. మిస్ వరల్డ్‌గా ఎంపికైన ఓపల్ సుచాతకు రూ. 8.5 కోట్ల ప్రైజ్ మనీని అందించనున్నారు. సుచాత థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో జన్మించారు.

మే7వ తేదీన ప్రారంభమైన ఈ సందడి నివారణ (మే31న) తుది పోటీలతో ముగిసింది. "బ్యూటీ విత్ ఏ పర్పజ్" నినాదంతో "మిస్ వరల్డ్' పోటీలను 1951లో "ది మిస్ వరల్డ్ అర్గనైజేషన్" మొదలుపెట్టింది. హైదరాబాద్లోని హైటెక్స్ ఈ గ్రాండ్ ఫినాలేకు వేదికైంది. కాగా, భారత్కు చెందిన నందిని గుప్తా టాప్ 20 వరకు వచ్చారు కానీ విజేతగా కాలేకపోయారు. ఫైనల్ రౌండ్లు చేరిన నలుగురు కంటెస్టెంట్లలో మిస్ థాయిలాండ్, మిస్ ఇదియోపియా, మిస్ మార్టినికి, మిస్ హాలెండ్ నిలిచారు. మిస్ థాయ్ లాండ్ ఒపల్ సురాత మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని దక్కించుకున్నారు. "మిస్ వరల్డ్-3035" మొదటి రన్నరప్ గా మిస్ ఇడియోపియా హస్సెట్ రిజ్ ఆడమాను నిలిచారు. రెండో రన్నరప్ గా మిస్ పోలెండ్ మాజీ క్షాణా. మూడో రన్నరప్ గా మిస్ మార్టినిక్ ఓపీలియా జోచెమ్ నిలిచారు.

**క్యాన్సర్ను జయించి..**

16 ఏళ్లకే క్యాన్సర్ బారిన పడిన సుజాతా దువాంగ్




శ్రీ ముప్పు నుంచి వైద్యంగా బయటపడ్డారు. అప్పటి నుంచి థాయ్లాండ్లో దొమ్ము క్యాన్ససై అవగాహన కల్పిస్తున్నారు. క్యాన్సర్ బాధితులకు అండగా నిలుస్తున్నారు. ఇందుకోసం నిధులు సేకరించడంతోపాటు, కొన్ని సంస్థలతో కలిసి పనిచేస్తున్నారు. ప్రభావితం చూపి లక్ష్యంతో యువత ముందడుగు వేయాలని ఆమె పిలుపునిస్తున్నారు

**మోడల్ నుంచి మిస్ వరల్డ్ దాకా..**

21 ఏళ్ల థాయిలాండ్ సుందరి సురాత చువాంగ్ మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని సొంతం చేసుకుంది. ఈ పురస్కారం పొందిన తొలి థాయ్ యువతిగా రికార్డుకెక్కింది. జననం: 2001 సెప్టెంబర్ 20న సాధారణ మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన సురాత కిరీ మోడల్ గా ప్రారంభమైంది. అక్కడ నుంచి అంది అందాల పోటీలవైపు దృష్టిసారించింది. తొలిసారి 2021లో అందాల పోటీల్లో పాల్గొంది. తల్లిదండ్రులు చిన్న వ్యాపారం నిర్వహిస్తుండేవారు. సుజాత ప్రాథ మిక, సెకండరీ విద్యను కజోన్కిట్సుస్కా స్కూల్లో పూర్తిచేసింది. ప్రస్తుతం పొలిటికల్ సైన్సో బ్యాచిలర్ డిగ్రీ చదువుతోంది. 2001లో మొదటిసారి అందాల పోటీలకు సిద్ధమైంది. అయితే ఆ పోటీలలో అమెకు చోటుదక్కలేదు. దీంతో నిరాశ చెందకుండా, మరుసటి ఏడాది. (2022) స్వదేశంలో జరిగిన మిస్ యూనివర్స్ పోటీలలో పాల్గొంది. 18 ఏళ్ల వయసులో మూడవ రన్నరప్ గా నిలిచింది. అయితే మొదటి రన్నరప్ నికోల్నీ రాజీనామాతో ఈమె రెండవ రన్నరప్ గుర్తింపు పొందింది. ఇక గతేడాది బ్యాంకాక్లో జరిగిన మిస్ యూనివర్స్ పోటీ లలో థాయ్లాండు ప్రాతినిధ్యం వహించింది. అనేక ప్రత్యేక అవార్డులు గెలుచుకుంది. మిస్ చార్మింగ్లెంట్ మిస్ బ్యూటీ అండ్ కానివంటి పురస్కారాలు నెగ్గింది చివరగా మిస్ యూనివర్స్ కిరీటాన్ని తలపై బలంకరించుకుంది. ఆ తర్వాత 17 నవంబర్ 2024లో మెక్సికో సిటీ వేదికగా జరిగిన మిస్ యూనివర్స్లో ఛర్ రన్నరప్ గా నిలిచింది. 125 దేశాల నుంచి అందాల భామలు ఈ పోటీలో పాల్గొన్నారు. తాజాగా హైదరాబాద్ వేదికగా జరిగిన మీస్ వరల్డ్ పోటీల్లోనూ తన అందచందాలకు తోడు, సమయస్ఫూర్తి సేవాదృక్పథాన్ని చాటుతూ కిరీటం సొంతం చేసుకుంది.

# తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి

**(మొదటి పేజి తరువాయి)**

అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడిందన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్‌పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు. జాగృతి సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయిందని, ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చామని, ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తామని అన్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలని డిమాండ్ చేశారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదన్నారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి-కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా ఫులే, సావిత్రిబాయి ఫులే విగ్రహాలతో పాటు- అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు- చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు అమరవీరులకు రేవంత్ నివాళులర్పించాలి. నివాళులర్పించని వారికి కుర్చీలో కూర్చునే అర్హత లేదు. ఉద్యమకారులపైకి గన్ తీసుకెళ్లిన వాళ్లు.. ప్రస్తుతం రాష్ట్రానికి సీఎం అయ్యారు. తెలంగాణ పథకాలకు తెలంగాణ వారి పేర్లే పెట్టాలి. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి.. రాజీవ్ యువవికాసం అని కాదు. వేరే రాష్ట్రం తెలంగాణ నీళ్లు తీసుకెళ్తుంటే మాట్లాడలేని పరిస్థితి రేవంత్‌ది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదు. గోదావరి నీళ్లు శాశ్వతంగా దూరం కాబోతున్నాయి. ఏపీ ప్రయోజనాల కోసమే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పిడికిలి బిగిస్తేనే తెలంగాణ వచ్చింది. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ.. జూన్ 4న ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా చేపడుతున్నాం. గోదావరి జలాల్లో వాటా కాపాడకపోతే.. తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్రం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని,లేకుంటే రైలురోకోలాంటికార్యక్రమాకలు వెనకాడమని అన్నారు.

# తెలంగాణ ఫస్ట్ మావిధానం

హైదరాబాద్, **మే31(జర్నలిస్ట్ వార్త)**: దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ÷ూర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ-ఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ-, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ-లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు- ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు



ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్‌షిప్ ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు- రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పోరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ- ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు- ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ-, దాని అనుబంధ రంగాలతో పాటు- ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు- కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు.

పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీ-ఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషితో ఐటీ- ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించి తన పనితీరు ఆలోచనా ధృక్పథంతో గ్లోబల్ లీడర్‌గా ఎదిగిన కేటీ-ఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు. లెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీ-ఆర్ పరిశీలించారు. తమ సంస్థ గురించి పిడిఎస్ఎల్ ప్రతినిధులు ఆయనకు వివరించారు. ఆ తరువాత కంపెనీ సిబ్బంది,ఉద్యోగులతో కేటీఆర్ ఇంటరాక్ట్ అయ్యారు.

## ఆల్ఫా స్కానింగ్ సెంటర్ రిపోర్టులు తారుమారు పై

# డిప్యూటీ డిఎంహెచ్ఓ విచారణ

**సత్తుపల్లి/మే31(జర్నలిస్ట్ వార్త):** రిపోర్టులు తారుమారు పై డిప్యూటీ డిఎంహెచ్ఓ విచారణ చేపట్టారు. ఈ నెల 19 వ తేదీన ఆల్ఫా స్కానింగ్ సెంటర్ కు దమ్మపేట కు చెందిన ఆరు నెలల గర్భిణీ నండూరి అనూష రాగా స్కానింగ్ నిర్వహించిన రేడియాలజీ డాక్టర్ బి. రకేష్ రిపోర్టులను తారుమారు చేశారు. నండూరి అనూష కు తొమ్మిది నెలల గర్భిణీ అయిన జ్యోతి రిపోర్టు ఇచ్చారు. అదే విధంగా ప్రైవేట్ ఆస్పత్రి వైద్యురాలు మందులు ఇవ్వగా గర్భిణీ అనూష అస్వస్థత గురైంది. దీంతో స్కానింగ్ సెంటర్ వద్ద అనూష బంధువులు ఆందోళనకు దిగి డిప్యూటీ డిఎంహెచ్ వో కు ఫిర్యాదు చేయడంతో శనివారం ఆయన విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా రేడియాలజీ సెంటర్ ను పరిశీలించి రేడియాలజీ డాక్టర్ బి. రాకేష్ ను వివరాలు అడిగి, పేషెంట్ పూర్తి పేరు అడ్రస్ సెల్ నెంబర్ నమోదు చేయకుండా రిపోర్టులు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. రిపోర్టు పై ప్రిఫర్ చేసిన డాక్టర్ పేరు మెన్షన్ చేయకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని, కనీస వివరాలు లేకుండా త్వరగా రిపోర్టు తయారు చేయడం సరికాదని తెలిపారు. వెంటనే సాఫ్ట్వేర్ ని చేంజ్ చేసి పేషెంట్ పూర్తి వివరాలు అడ్రస్ సెల్ నెంబర్ ప్రిఫర్ చేసిన డాక్టర్ పేరు నమోదు వచ్చేలా రిపోర్టును తయారు చేయాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్లో ధరల పట్టిక లేకపోవడం పై ఆయన మండిపడ్డారు. తక్షణమే ధరల పట్టిక ఏర్పాటు చేయాలని స్కానింగ్ కు వచ్చిన పేషంట్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, పద్ధతి మార్చుకోకుంటే స్కానింగ్ సెంటర్లు సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. స్కానింగ్ రిపోర్టులను పరిశీలించి వివరణ అడిగి తెలుసుకుని స్కానింగ్ రిపోర్టులను వెంట తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ తలారి సీతారాం మీడియా తో మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆస్పత్రిలో స్కానింగ్ సెంటర్ ను సందర్శించి వారి వద్ద నుంచి వివరాలు అడిగి తెలుసుకుని స్కానింగ్ సెంటర్ లో రిపోర్టులను పరిశీలించడం జరిగిందని, రెండు రోజుల్లో రిపోర్టులు ఇచ్చే ప్రక్రియను పూర్తిగా మార్చుకోవాలని ఆదేశాలు జారీ చేశామని, ఆస్పత్రి నిర్వాహకులకు స్కానింగ్ సెంటర్ డాక్టర్ కి నోటీసులు అందజేశామని, పూర్తి నివేదిక జిల్లా అధికారులకు అందజేస్తామని తెలిపారు.



# గుండెపోటుతో యువకుడు మృతి





**గణపురం/మే31(జర్నలిస్ట్ వార్త):**గణపురం మండలం కేంద్రానికి చెందిన పసినూటి రాజు కొమరమ్మ దంపతుల కుమారుడు పసునూటి వెంకటేష్ వయసు 30 సంవత్సరాలు అనే యువకుడు శనివారం భూపాలపల్లి వంద పడకల హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మధ్యాహ్నం గుండెపోటుతో మరణించాడు వెంకటేష్ మరణంతో గణపురంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలముకున్నాయి ఈ విషయం తెలుసుకున్న గణపురం ఎస్ఐ రేఖ అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నిరుపేద విద్యార్థికి చేయూత



**పర్వతగిరి/మే31(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని తుర్కల సోమారం గ్రామానికి చెందిన తాటికాయల రామకృష్ణ ఎంబిబిఎస్ స్టూడెంట్ కు మాస్(మహా ఆది సేవాసమితి) ఆధ్వర్యంలో చదువు నిమిత్తం శనివారం ఆర్థిక సహాయాన్ని తండ్రి ఉపేందర్ కు అందించారు. రామకృష్ణ ఎస్ వి ఎస్ మెడికల్ కాలేజీ.. మహబూబ్ నగర్ లో చదువుతున్నాడు. ఈ సందర్భంగా మాస్ బాధ్యులు డాక్టర్ విజయ్ కుమార్ సీనపల్లి, డాక్టర్ రవికిరణ్ చాగంటి, డాక్టర్ విక్రమ్ కుమార్ సీనపల్లి, వరంగల్, మహబూబాబాద్ ఆరోగ్యశ్రీ టీం లీడర్ కందికట్ల సంతోష్ తదితరులు మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ . నినాదం పే బ్యాక్ టు ది సొసైటీ “”లో భాగంగా మాస్ .మాదిగ కులం లోనీ బీద విద్యార్థుల కోసం పనిచేస్తుంది అని అన్నారు. మాదిగ బీద విద్యార్థుల..సహాయార్థం ఫోన్ నెంబర్ లో 9010730380. సంప్రదించవచ్చన్నారు.

# పేదల పాలిట వరం సీఎం సహాయనిధి పథకం..

## మాజీ సర్పంచ్ తప్పెట రమేష్



**చెన్నారావుపేట/మే31(జర్నలిస్ట్ వార్త):** పేద ప్రజలకు ఆరోగ్యం అందించే విషయంలో సీఎం సహాయనిధి పథకం వరం లాంటిదని గతంలో ఎన్నడూ లేని విధంగా ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు. శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో లింగాపురం గ్రామానికి చెందిన గుగులోతు శ్రీలేఖ 60000,పల్లాటి లింగమూర్తి 57000,గొట్టే మల్లేష్ 22000,ఇందూరి శంకర్ 19000 రూపాయల చెక్కులు మంజూరు కాగా 158000 రూపాయలను లబ్ధిదారులకు అందించడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఆరోగ్య పరంగా అండగా నిలిచి స్థానికంగా ప్రతి నెల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందిస్తుంది అని తెలిపారు.అనారోగ్యంతో చికిత్స పొందిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కులు అందిస్తుందని చెప్పారు.సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ఎల్వోసి ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు. విద్యా,వైద్యం సమపాలుగా అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి,సీనియర్ నాయకులు ఇందూరి రాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్,దేనబోయిన ఎల్లయ్య,ఎండీ హసేన్,కొత్తగట్టు రాజయ్య,తలబోయిన దేవయ్య, నమిండ్ల అగ్ని,యువ నాయకులు తప్పేట అఖిల్,మైదం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలి



**రాయపర్తి/మే31(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలో హాజరా హాస్పిటల్ యాజమాన్యం అందిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,ఆకుల సురేందర్ రావు,యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్,భూక్యా సమ్మయ్య, పెండ్లి మహేందర్ రెడ్డి, ఏసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిర్ర మల్లయ్య,మచ్చ నిలయ్య,ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మందాటి సుదర్శన్ రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేస్తాం

## -ఆదివాసి కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో మంత్రి పొంగులేటి





**పాల్వంచ/మే31(జర్నలిస్ట్ వార్త):** గిరిజన అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కిన్నెరసాని లోని ఎస్టి గురుకులంలో శనివారం నిర్వహించిన తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్త సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరాగాంధీ హయాంలో సుమారు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను గిరిజనులకు పంపిణీ చేశారని, ఆ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు పక్కదోవ పట్టించారని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నూతన విధానాలతో స్కీంలను ప్రవేశపెడుతుందని తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుకునేందుకు విలువైన భూములను కాపాడేందుకు ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. అంతకు ముందు కిన్నెరసాని గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో మంత్రి పొంగులేటి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి కలిసిన జర్నలిస్టు వార్త జిల్లా స్టాపర్ నారపోగు ప్రసాద్ ,



**ఖమ్మం/మే31(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు దయాకర్ రెడ్డిని శనివారం ఖమ్మం జిల్లా జర్నలిస్టు వార్త స్టాప్ రిపోర్టర్ నారపోగు ప్రసాద్, జిల్లా స్టాపర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తంబూరి దయాకర్ రెడ్డి కలిసి కొద్దిసేపు మాట్లాడారు. ప్రభుత్వానికి ఖమ్మం జిల్లాకు మంచి పత్రికగా పేరు ప్రఖ్యాతలు పొందాలని ప్రభుత్వానికి వాయిదా ఉండి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా జర్నలిస్టు వార్త పత్రిక కథనాలు వస్తున్నాయని తెలిపారు. ప్రజలకు నాయకులకు జర్నలిస్టు వార్త పత్రిక మంచి పేరు రాష్ట్రంలో తీసుకొచ్చే విధానంగా విలేకరుల కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి వారధిగా ఉండాలని దయాకర్ రెడ్డి అన్నారు.

## ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని ఇంటికి వచ్చిన

# జవాన్ కు ఘన సన్మానం





**పర్వతగిరి/మే31(జర్నలిస్ట్ వార్త):** పహాల్గమ్ ఘటన తర్వాత భారత దేశం ఆపరేషన్ సింధూర్ సైనిక చర్యలో భాగంగా పాల్గొని వచ్చిన దూపతండా కు చెందిన బానోత్ మోహన్ ను వారి ఇంటి లొ ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళితే... వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దూప తండా గ్రామానికి చెందిన బానోత్ మోహన్ ఐ టి బి పి జవాన్ గా కాశ్మీర్ లొ విధులు నిర్వహిస్తున్నాడు. పహాల్గమ్ దుర్ఘటనకు ముందు సెలవులపై ఇంటికి రాగ కాశ్మీర్ హెడ్ క్వార్టర్ నుండి మెసేజ్ రాగానే వెంటనే డ్యూటీ కి వెళ్లి ఆపరేషన్ సిందూర్ లొ భాగంగా పాకిస్థాన్ బార్డర్ లొ ఉగ్రవాదులతో పోరాడి విధులు నిర్వర్తించి ఇంటికి వచ్చాడు. దూప తండా గ్రామం మాజీ సర్పంచ్ ధర్మసోత్ జాంరి, స్థానిక నాయకులు బానోత్ మోహన్ ను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమం లొ ధరమ్ సోత్. దుల్య, రమేష్, యాకుబ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏదైనా ఆలోచన మాత్రమే

## -ఆచరణలో పెట్టాల్సింది అధికారులే



**భూపాలపల్లి/మే31(జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలలో మీలాంటి అధికారులు సమగ్ర కార్యాచరణతో నిర్విరామంగా కృషి చేయడం వల్ల సరస్వతి పుష్కరాలు విజయవంతం అయ్యాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దిద్దుళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జరిగిన సరస్వతి పుష్కరాలు డే ఆఫ్ థాంక్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పుష్కరాలు ఘనంగా నిర్వహించాలన్న ముఖ్యమంత్రి అలోచన మేరకు జిల్లా యంత్రాంగం 12 రోజులు 24 గంటలు నిర్విరామంగా కష్ట పడ్డారని తెలిపారు. క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేస్తేనే అది అమలు అవుతుందని నిరూపించారని, పుష్కరాలు వల్ల ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినట్లు తెలిపారు.

రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని సరస్వతి పుష్కరాల' నిర్వహణను ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకుని నిర్బహించినట్లు తెలిపారు. పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం 40 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నిజానికి పుష్కరాల నిర్వహణ అంత తేలిక కాదని, ఏ చిన్న పొరపాటు జరిగినా, నిర్లక్ష్యంగా ఉన్నా జరిగే నష్టం అంతా ఇంతా కాదని పేర్కొన్నారు. శాసనమండలి ఎన్నికల కోడ్ అమల్లో ఉంది పనులు చేయడానికి ఆటంకం ఏర్పడింది, అయినా ఇంజినీరింగ్ అధికారులు పనులను.పూర్తి చేశారని అభినందించారు. మనకు చాలా తక్కువ సమయం మాత్రమే ఉంది అయినా మీరంతా కష్టపడి ఒకరికొకరు సమన్వయం చేసుకుని... ఒక టీం వర్క్ లా పనిచేసి పుష్కరాలను అత్యంత విజయవంతంగా నిర్వహించారని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 30 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఆ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శించుకున్నారంటే అందుకు కారణం మీరేనని, మీరు పడిన శ్రమ మీరు చూపిన చొరవ విజయానికి కారణం అయ్యాయన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ మార్గ నిర్దేశనంలో 33 శాఖలకు చెందిన అటెండర్ నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారి వరకూ ప్రతి ఒక్కరూ మూడు నెలలు చాలా కష్టపడ్డారని, పుష్కరాలను విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భద్రత, నీటి సరఫరా, అన్నదానం, మెడికల్ సౌకర్యాలు, శౌచాలయాలు, విద్యుత్, పారిశుధ్యం, మీడియా కవరేజి ఇలా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేశారన్నారు.

యంత్రాంగం కృషి వల్లే తెలంగాణలో తొలిసారిగా కాశీ పండితుల చేతుల మీదుగా ప్రతి రోజు సాయంత్రం నిర్వహించిన "సరస్వతి నవరత్న మాలా హారతి" కార్యక్రమం మొత్తం పుష్కరాలకే ప్రధాన ఆకర్షణగా నిలిచిందన్నారు.

ఈ పుష్కరాల ద్వారా ఆర్టీసీకి సుమారు 10 కోట్ల ఆదాయం వచ్చిందని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశాన్ని వినియోగించుకొని లక్షలాది మంది సోదరీమణులు పుష్కరాలకు విచ్చేశారని అన్నారు. 12 రోజుల పాటు దాదాపు 9 వేల ట్రిప్పులు బస్సులు నడిచాయని తెలిపారు. కొందరు సరస్వతి పుష్కరాలు విజయవంతం కాకుండా చేయాలని కుట్రలు పన్నారని, చిన్న చిన్న అంశాలను భూతద్దంలో చూపించే ప్రయత్నం చేశారని, అయినా భక్తులు అవన్నీ ఏమి పట్టించుకోకుండా లక్షలలో పుష్కర స్నానాలు చేశారని అన్నారు. మీడియా మిత్రుల సహకారం గురించి ఈ రోజు ప్రత్యేకంగా చెప్పుకోవాలని, ఎప్పటి కప్పుడు పుష్కరాలకు సంబంధించిన సమాచారాన్ని భక్తులకు తెలియజేసి విజయవంతంగా కావడంలో కీలక పాత్ర పోషించారని అభినందించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ సహకారం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానని మంత్రి తెలిపారు. స్వచ్ఛంద సంస్థల కృషి ప్రశంసనీయం. వారికి ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఇది మొదటి అడుగు మాత్రమేనని రానున్న గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా నిర్వహించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఈ విషయంలో అసలు రాజీ పడబోమని, ఈ పుష్కరాల్లోని లోటుపాట్లను గుర్తించి అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందని అన్నారు. ముఖ్యంగా యంత్రాంగం యొక్క పాత్ర చాలా కీలకమని ప్రభుత్వం మీ వెంట ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు. కాళేశ్వరానికి వెళ్లే జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో కాళేశ్వరం, ఇతర ప్రాంతాల్లో కొత్త బస్సు డిపోల నిర్మాణానికి శ్రీకారం చుడతామని అన్నారు. ఓవైపు అభివృద్ధి... మరోవైపు సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే తొలిస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే ఉచిత బస్సు, 200 లోపు యునిట్లు ఉచిత విద్యుత్, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి లాంటి అనేక ప్రతిష్ఠాత్మక పథకాలకు శ్రీకారం చుట్టామని, అయినా... కొందరు పనిగట్టుకొని మేం ఏమి చేయడం లేదంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ పుష్కరాల స్ఫూర్తితో అధికారులు మరింత జోష్ తో... టీం వర్క్ తో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆలోచనలు, ప్రాధాన్యాలు, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అభినందించారు. ప్రమాదంలో మరణించిన కొమరవెల్లి గ్రామస్థులకు లక్ష రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించారు. అలాగే వడదెబ్బకు గురై మరణించిన పారిశుధ్య కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ జిల్లా యంత్రంగా ఆశాంతం కష్టపడి పనిచేసి సరస్వతి పుష్కరాలను విజయవంతం చేసినట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలను బ్రహ్మాండంగా నిర్వహించిన యంత్రాంగం యొక్క కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి విజయానికి తోడ్పడ్డారని తెలిపారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో మంత్రి శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పుష్కరాలు విజయవంతంగా కావడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కొమరపల్లి గ్రామస్తులు ఇద్దరు వ్యక్తులు ప్రమాదంలో చనిపోయారని ప్రభుత్వం తరపున పరిహారం అందజేయాలని సూచించారు. కనువిప్పు కలిగి విధంగా విజయవంతం చేశారని జిల్లా యంత్రాంగాన్ని రాష్ట్ర మంత్రివర్యులు సిబ్బందిని అధికారులను ఆయన అభినందించారు. రానున్న గోదావరి పుష్కరాలకు ఈ అనుభవం ఉపయోగపడుతుందని గోదావరి పుష్కరాలకు కుంభమేళాలను మైమరిపించే విధంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని ఏలాంటి లోటుపాట్లు రాకుండా చేసేందుకు సరస్వతి పుష్కరాల అనుభవం దోహదపడుతుందని తెలిపారు.

ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ 12 రోజులు జిల్లా యంత్రాంగం మకాం వేసి ఎప్పటికప్పుడు ఏర్పాట్లు పరిశీలిస్తూ పర్యవేక్షిస్తూ సమస్యలు పరిష్కరించి విజయవంతం చేశారని తెలిపారు. వర్షం వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే సౌకర్యాలు కల్పించారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా యంత్రాగానికి ధన్యవాదాలు తెలిపారు ప్రయోగరాజ్ ను తలపించే విధంగా కాళేశ్వరంలో పుష్కరాలు ఎంతో అద్భుతంగా జరిగాయని ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ యంత్రాంగమంతా ఒకతాటిపై నిలబడి అహర్నిశలు శ్రమించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. సమగ్ర ప్రణాళికలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. 12 రోజులపాటు సరస్వతి పుష్కరాలను అత్యంత విజయవంతంగా నిర్వహించామని ప్రతి ఒక్కరిని అభినందించారు. మూడు నెలల ముందు నుంచి సమగ్ర ప్రణాళికలు చేశామని 12 సంవత్సరాలకు వచ్చే పుష్కరాలను ప్రణాళికలు ప్రకారం నిర్వహించామని తెలిపారు. రోజురోజుకు భక్తులు రద్దీ పెరిగిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించామన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు తెలిపారు. కాళేశ్వరం చిన్న గ్రామమైనప్పటికీ 30 లక్షలు కంటే ఎక్కువ మంది భక్తులు భక్తులు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ప్రతి ఒక్కరి కాంట్రిబ్యూషన్ 12 రోజులు రేయింబవళ్ళు విధులు నిర్వహించారని అన్నారు. పుష్కరాలు ముందు పుష్కరాలు తర్వాత పారిశుధ్య కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యమని ఆయన తెలిపారు. విద్యుత్ శాఖ ఎలాంటి అంతరాయం లేకుండా 24లో7 నిరంతరం విద్యుత్ అందించారని అభినందించారు. వర్షాలు వచ్చి రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడిన 30 నిమిషాల్లో విద్యుత్ సేవలు పునరుద్ధరించారని అభినందించారు. సింగరేణి రెస్క్యూ సిబ్బంది, ఎన్డిఆర్ ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, మెడికల్ సిబ్బంది వడదెబ్బ నుండి భక్తులను కాపాడారని తెలిపారు. పోలీస్ శాఖ వాహన రద్దీ పెరుగుతున్న క్రమంలో రాత్రికి రాత్రే పార్కింగ్ ఏర్పాటు చేసి ఉచిత షటిల్ బస్సులు ఏర్పాటు చేసి భక్తులను తరలించారని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ నిరంతరాయ మంచినీరు సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారని అన్నారు. 45 డిగ్రీలు కంటే ఎండ తీవ్రత అధికంగా ఉన్నది, అనుకోకుండా అధిక వర్షపాతం వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సమస్యలు పరిష్కరిస్తూ ముందుకెళ్లామని తెలిపారు. దేవాదాయ ధర్మదాయ శాఖ పనితీరును ఆయన అభినందించారు. దేవాలయంలో భక్తులు నియంత్రణ చర్యలు రెడ్డిని చాలా బాగా మేనేజ్ చేశారని అభినందించారు. ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి ఆదేశాల మేరకు కార్యాచరణలతో ముందుకు వెళ్ళామని సీఎస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, డైరెక్టర్ తదితరులు సలహాలు సూచనలు ఎంతగానో ఉపయోగపడ్డాయని ఆయన తెలిపారు. హైదరాబాద్ నుండి ప్రతిరోజు పర్యవేక్షణ చేశారని వారి సూచనలు విజయవంతానికి ఎంతగానో దోహదపడ్డాయని తెలిపారు.

ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ

సరస్వతి పుష్కరాలు 12 రోజులు నిర్విరామ కృషిచేసినట్లు తెలిపారు. అన్ని శాఖలు సమిష్టి కృషితో పుష్కరాలను విజయవంతం చేశాయని తెలిపారు. గత రెండు మూడు నెలల నుంచి మనం ఎన్నో అంచనాలను పెట్టుకుని చేయడం వల్ల పుష్కరాలు విజయవంతమైనట్లు తెలిపారు. ఎన్నో చాలెంజెస్ వచ్చాయని పుష్కరాలు విధులు ఎంతో సంతృప్తిని ఇచ్చాయని అన్నారు. ప్రతిరోజు ఒక ఛాలెంజ్ గా తీసుకొని ముందుకు వెళ్ళామన్నారు. పార్కింగ్ సమస్య వచ్చిందని వర్షాలు వల్ల ఇబ్బంది వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా పునరుద్ధరణ పనులు చేసినట్లు తెలిపారు. విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. 24 గంటలు కష్టపడి వర్షం వచ్చినా ఎండ తీవ్రత వల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేసిన తెలిపారు.

అనంతరం పుష్కరాల విధులు నిర్వహించిన జిల్లా అధికారులను, సిబ్బందిని శాలువా, మెమెంటో తో అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఆర్టీసీ వరంగల్ ఆర్ ఎం విజయభాను, ఆర్డిఓ రవి, ఎస్పి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**రాయపర్తి/మే31(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన ముప్పిడి యాదగిరి అనారోగ్యంతో మరణించగా శనివారం వారి పార్థివా దేహానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి నివాళ్లు అర్పించి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్, గుమ్మడిరాజ్ వెంకన్న, పిట్టల వెంకటయ్య, ముప్పిడి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టు మీద నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు




**పర్వతగిరి/మే31(జర్నలిస్ట్ వార్త):** జమాల్ పురం గ్రామంలో తాడి చెట్టు నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు అయ్యాయి . జమలాపురం గ్రామంలో దుడ్డు సంపత్ అను గీతా కార్మికుడు వృత్తిలో భాగంగా శనివారం తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కింద జారిపడి తీవ్రంగా గాయపడి అతని కాలు నడుము విరగడం జరిగింది బాధితి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిందిగా జమాలపురం గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బాల్య మల్లేశం గౌడ్ తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాల్య వెంకట్ రాజ్ గౌడ్, కారింగుల అరవింద్ గౌడ్ , దుడ్డు నాగరాజుగౌడ్ కోరారు.

## మాజీ సర్పంచ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**పర్వతగిరి/మే31(జర్నలిస్ట్ వార్త):**
పర్వతగిరి మండల కేంద్రంలోని స్థానిక మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు 27వ పెళ్లిరోజు సందర్భంగా వారి స్వగృహంలో మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు, మాజీ వార్డు మెంబర్లు నాగుల కుమారస్వామి, చీదురు తిరుపతి, రంగు కుమార్, ఫర్టిలైజర్ కుమార్ పూల బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ కోప్షన్ సభ్యునికి పరామర్శ



**పర్వతగిరి/మే31(జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని అన్నారం గ్రామంలో మాజీ కోప్షన్ సభ్యుడు షేక్ నూరోద్దిన్( 70) మరణించగా ఆయన కుమారుడు షేక్ షబ్బీర్ పర్వతగిరి మాజీ కో ఆప్షన్ సభ్యున్ని పాక్స్ ఛైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్, పర్వతగిరి మాజీ జెడ్ పి టి సి బానోత్ సింగ్ లాల్ శనివారం పరామర్శించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు మనోహర్, యాకయ్య, లక్ష్మణ్, సాబీర్, పాషా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**భూపాలపల్లి/మే31(జర్నలిస్ట్ వార్త):** సింగరేణిశిక్షణా కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. శనివారంఈ సందర్భంగా శిక్షణలో పాల్గొంటున్న అభ్యర్థులకు ట్రైనింగ్ కిట్లను అందచేసి శిక్షణా కార్యక్రమంలో నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల భవిష్యత్తు అభివృద్ధికి, వారి సామర్థ్యాన్ని మెరుగుపరచడానికీ లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ ఎంతో ఉపయోగపడతుందని తెలిపారు. మన జిల్లాలో లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ కోసం మొత్తం 162 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, మొదటి విడతలో 87 మంది అభ్యర్థుల జాబితాను కమిషనర్ కార్యాలయం నుండి ఎంపిక చేశారని తెలిపారు. ఎంపిక చేసిన అభ్యర్థులకు ఈ నెల 26వ తేదీ నుంచి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే రోజున అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్, శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. కమిషనర్ కార్యాలయం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం థియరీ తరగతులు సజావుగా సాగుతున్నాయని పేర్కొన్నారు. సోమవారం నుండి క్షేత్ర స్థాయిలో సర్వే శిక్షణ ప్రారంభం కానుందని తెలిపారు. మొత్తం శిక్షణా కాలం 50 పని దినాలు ఉంటుందని స్పష్టం చేశారు. జులై 28, 29 తేదీలలో ఫీల్డ్, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడతాయన్నారు.రెండవ దశ శిక్షణ తరగతులు ఆగస్టు మాసం నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా ఏ. నరేష్ కుమార్



**భూపాలపల్లి/మే31(జర్నలిస్ట్ వార్త):** భూపాలపల్లి అదనపు ఎస్పీ గా ఏ. నరేష్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పోలిసు శాఖలో 1991 సంవత్సరంలో ఎస్సైగా ఎంపికయిన అదనపు ఎస్పీ నరేష్ కుమార్, మొదట ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సుల్తానాబాద్,రాయకల్ , కోరుట్ల, వేములవాడ, కరీంనగర్ రూరల్ లో ఎస్సైగా విధులు నిర్వహించి, 2006 లో సీఐగా పదోన్నతి పొంది, సీఐడి వరంగల్, టేకులపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, జగిత్యాల, ఖానాపూర్ సీఐ గా విధులు నిర్వర్తిస్తూ, 2017 లో డిఎస్పీ గా పదోన్నతి పొంది, మహబూబాబాద్, మామునూర్ ఏసిపి గా విధులు నిర్వర్తిస్తూ, 2023 లో అదనపు ఎస్పిగా ప్రమోషన్ పొంది, ఖమ్మం పోలీసు కమిషనరేట్ లో అదనపు డీసీపీ అడ్మిన్ గా విధులు నిర్వర్తిస్తూ, భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ గా బదిలీపై రావడం జరిగింది. అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఏ. నరేష్ కుమార్ జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ , ప్రజల రక్షణ కోసం సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో అమానుష ఘటన

**సత్తుపల్లి/మే31(జర్నలిస్ట్ వార్త):**
ఖమ్మం జిల్లా వాసి నాగిరెడ్డి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన చైతన్యపురిలోని కొత్తపేట వైష్ణవి రుతిక అపార్టుమెంట్‌లో జరిగింది. చిన్న చిన్న గొడవలు.. పెద్ద పెద్ద ఘోరాలకు దారి తీస్తుంది. క్షణకావేశంలో తీసుకున్న నిర్ణయాల వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి వెలుగు చూసింది. పార్కింగ్ విషయమై జరిగిన గొడవలో ఒకరి నిండు ప్రాణం పోయింది. ఈ ఘటన హైదరాబాద్‌లోని చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని వైష్ణవి రుతిక అపార్టుమెంట్‌లో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే పార్కింగ్ గొడవ ప్రాణాలు తీసింది ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన 48 ఏళ్ల గంధ్ర నాగిరెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. అతడు దాదాపు 13 ఏళ్లుగా చైతన్యపురిలోని కొత్త పేట వైష్ణవి రుతిక అనే అపార్టుమెంటులో నివాసముంటున్నాడు. అయితే అదే అపార్టుమెంట్‌లో సూరి కామాక్షి అనే మహిళ అద్దెకు ఉంటుంది. ఓ రోజు రాజమండ్రికి చెందిన ఆమె అల్లుడు కృష్ణ జివ్వాజి కామాక్షి ఇంటికి వచ్చాడు. అతడు తన కారును అపార్టు పక్కన పార్క్ చేసి కామాక్షి ఇంటికి వెళ్లాడు. అదే సమయంలో నాగిరెడ్డి బయటనుంచి వచ్చి తన కారును కృష్ణ



కారు వెనక పార్క్ చేశాడు. అనంతరం కృష్ణ తన అత్త ఇంటి నుంచి వెళ్లిపోయేందుకు కిందికి వచ్చాడు. అప్పుడే తన కారుపై గీతలు ఉన్నట్లు గమనించాడు. దీనికి తన కారు వెనుక పార్క్ చేసిన నాగిరెడ్డి కారణమని.. వాచ్‌మెన్‌తో అతడ్ని కిందికి రప్పించాడు అనంతరం నాగిరెడ్డితో కృష్ణ గొడవ పడ్డాడు. అది కాస్త ఉద్రుతంగా మారడంతో నాగిరెడ్డిపై దాడి చేశాడు. దీంతో అతడి నోటి నుంచి నురగ, చెవిలోంచి రక్తం వచ్చి కింద పడిపోయాడు. అయితే అప్పటికే అతడిని హాస్పిటల్‌కు తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. నాగిరెడ్డి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఇక ఈ గొడవలో నాగిరెడ్డి కింద పడిపోగానే కృష్ణ పరారయ్యాడు. అతడి అత్త కామాక్షి తన ఇంటికి తాళం వేసి పారిపోయింది. ఈ ఘటనపై మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనంతరం డెడ్ బాడీని పోర్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులు తమ స్వగ్రామానికి తీసుకెళ్లారు.

# చిరుధాన్యాలు పకృతి వ్యవసాయంలో ముఖ్యపాత్ర

## డాక్టర్ కన్నబాబు

**పర్వతగిరి/మే31(జర్నలిస్ట్ వార్త):**
భారతీయ చిరుధాన్యాల పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, హైదరాబాద్ పి వి నరసింహా రావు తెలంగాణ పశు వైద్య విశ్వ విద్యాలయ పరిధి లోని మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం పర్వతగిరి మండలం లోని గుగ్గులోత్ తండాలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కన్నబాబు , తృణ ధాన్యాల పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా వల్ల ఆహార ఉత్పత్తులకు డిమాండ్ పెరిగింది. మార్కెట్లో ఆహార కొరతను తీర్చేందుకు అధిక దిగుబడుల కోసం ఎరువులు, క్రిమిసంహారక మందులు



విచ్చలవిడిగా వాడుతుండడంతో నేల కలుషితం అవుతుంది. మితిమీరిన రసాయనక ఎరువులు పురుగుల మందుల వినియోగం వల్ల భూసారం కోల్పోవడంతో పాటు పంటలకు మేలు చేసే క్రిమి కీటకాలు చనిపోతున్నాయి. తెగుళ్ల ఉధృతి కూడా పెరుగుతుంది. పకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడి తో పకృతి సిద్ధంగా దొరికే వాటితో చేయడం వల్ల ఖర్చు తగ్గి రైతుల నికర ఆదాయాన్ని పెంచవచ్చు. ఇందులో చిరుధాన్యాల ముఖ్య ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని వాటి పండించే విధాన్ని రైతులకు తెలియజేశారు. పకృతి వ్యవసాయం ప్రకృతిలో సహజ సిద్ధంగా దొరికే వాటితో తయారు చేసే జీవామృతం, బీజామృతం మరియు ఇతర కషాయాలను వాడడం వల్ల మొక్కల పెరుగుదలకు ఎక్కువగా ఉపయోగపడే సేంద్రీయ కర్బనం పెంచడంతోపాటు ఎటువంటి కలుషితం లేకుండా పర్యావరణ పరిరక్షణ గా ఉంటుంది.
ఈ కార్యక్రమంలో కేంద్రీయ మెట్ట పంటల శాస్త్రవేత్త నిర్మల, కేవికే శాస్త్రవేత్త సౌమ్య , హర్ష, స్థానిక మండల వ్యవసాయాధికారి ప్రశాంత్ మరియు రైతులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని లో తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ బునియాడి కార్యకర్తల సమ్మేళనం

## సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి , డాక్టర్ మట్టా దయానంద్







**భద్రాద్రి కొత్తగూడెం/మే31(జర్నలిస్ట్ వార్త):**
కిన్నెరసాని గురుకుల పాఠశాల లో.
తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి జాతి గొప్పతనం, వారి జీవన శైలి, వారి జీవన. మనుగడలో వచ్చిన మార్పులు మరియు ఆనాడు, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీలకు చేసిన సహాయ సహకారాలు, ఆదివాసీల హక్కుల గురించి ఈ సమ్మేళనంలో చర్చించడం మాట్లాడటం జరిగింది ఆదివాసి జాతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, వారు ఇంకా ఎంతో అభ్యున్నత స్థాయికి ఎదగాలని కోరుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలు ఈ సమ్మేళనంలో లంబాడీల కోయ డాన్స్ కళాకారులతో అలరించడం జరిగింది.. తెలంగాణ రాష్ట్ర ఆదివాసి సమ్మేళన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడెం భద్రాద్రి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సహచర ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు తో కలిసి పాల్గొన్నారు.

# కరాటే లో ఉచిత శిక్షణ అభినందనీయం.

**-సత్తుపల్లి సిఐ కిరణ్ కుమార్. -కరాటే శిక్షకుడికి అభినందనలు వెలువ**







**సత్తుపల్లి/మే31(జర్నలిస్ట్ వార్త):**
స్థానిక లైన్ బుడోకాన్ కరాటే హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో కరాటే నేషనల్ రేఫరీ పిచ్చయ్య ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కరాటే లో ఉచితంగా వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సత్తుపల్లి సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. గత నెల రోజులుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉచిత వేసవి కరాటే శిక్షణ జరిగింది. శనివారం శిక్షణ ముగింపు సందర్భంగా పోటీలు నిర్వహించి విజేతలకు కరాటే బెల్టులు, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. పోలీస్
సీఐ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ అనేక రంగాలు వ్యాపారాత్మకంగా మారిన నేపథ్యంలో కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య వేసవిలో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ కు బానిస కాకుండా ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ సమయపాలన, క్రమశిక్షణ, అంకితభావం గల పిచ్చయ్య ఈ ప్రాంతంలో వందల మందికి కరాటే లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు దేశ విదేశాలలో ప్రతిభ కనబరిచి సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలు పెంచారని




పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు పిచ్చియను ఘనంగా సత్కరించారు.

## విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

# గణస్వాగతం తెలిపిన పొంగులేటి





**ఖమ్మం/మే31(జర్నలిస్ట్ వార్త):**ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు శనివారం విచ్చేసిన తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో మంత్రి పొంగులేటి ఆహ్వానం మేరకు ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి వారి ఇద్దరికి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించారు. అనంతరం కాసేపు పార్టీ ముఖ్యులతో కలిసి పలు అంశాలపై చర్చించారు.

# పర్వతగిరి మండల భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఎన్నిక



పర్వతగిరి/మే31(జర్నలిస్ట్ వార్త): మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు చీమల బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో శనివారం మండల నూతన కమిటీ ఎన్నుకొన్నారు. ప్రధాన కార్యదర్శులుగా బత్తిని దేవేందర్, జాటోత్ రవి నాయక్,ఉపాధ్యక్షులుగా,తౌర్రి లక్ష్మణ్ యాదవ్,ఆడెపు ప్రభాకర్,పాయిలి యాకయ్య,ఆకుతోట దివ్య, లనుఎన్నుకొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్, సీనియర్ నాయకులు పిచ్చి రెడ్డి , గొల్లపల్లి సంతోష్, బొట్ల మధు, అసవత్ శ్రీనివాస్, చీమల చంద్రయ్య, గోనె సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండలం బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రాయల రమేష్ చౌదరి

తల్లాడ/మే31(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం నుండి బిజెపి ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన రాయల రమేష్ చౌదరి మాట్లాడుతూ బిజెపి జిల్లా పార్టీ ఇచ్చిన పదవికి గౌరవిస్తూ గ్రామ పట్టణాల్లోనే ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మండల కార్యక్రమాలు గాని బిజెపి నాయకులతో కలిసి మెలిసి ఉంటానని ప్రజా సమస్యలపై పోరాడుతానని నా పదవికి న్యాయం చేస్తానని తెలిపారు. మండల అధ్యక్షులు వారు చల్లనాగులు ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.



# ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం






**తల్లాడ/మే31(జర్నలిస్ట్ వార్త):**తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రత్న మనోహర్ శనివారం మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను వాడడంతో వాడటం వల్ల వాడిన వారితోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా అనారోగ్య లక్షణాలు రావచ్చు ముఖ్యంగా పొగ తాగటం వల్ల తాగిన వారి శ్వాసకోశ సంబంధ అవయవాలు పాడైపోతాయి అదే విధంగా వారు వదిలిన పొగ వల్ల పక్కనున్న వారి యొక్క శ్వాసకోశ అవయవాలు కూడా పాడైతాయి అదేవిధంగా పొగాకు ఉత్పత్తులు నమలడం వల్ల నోటి క్యాన్సర్ శ్వాసకోశ క్యాన్సర్ జీర్ణకోశ సంబంధ క్యాన్సర్ వ్యాధులు కూడా సంభవించవచ్చు అందువల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండటం వల్ల వారితో పాటు వారి కుటుంబ సభ్యులు మరియు సమాజంలోని వ్యక్తులు కూడా ఆరోగ్యంగా ఉంటారు కావున ప్రతి ఒక్కరూ ధూమపానానికి పొగాకు గుట్కా మొదలైన పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తల్లాడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెల్త్ సూపర్వైజర్స్ భాస్కర్, పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ ,ఝాన్సీ లక్ష్మి, కళావతి రాజేశ్వరి ఏఎన్ఎం లు, సురేష్ సంజయ్ కృష్ణ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నటుడు శ్రీకాంత్‌కు ప్రైవేటుగా పూజలు చేసిన ఫలితం

# శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడి సస్పెన్షన్



తిరుపతి, **మే31(జర్నలిస్ట్ వార్త):**:ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడిపై సస్పెన్షన్ వేటు పడింది. సినీ నటుడు శ్రీకాంత్ కుటుంబానికి ప్రైవేటుగా నవగ్రహ శాంతి పూజలు నిర్వహించిన వ్యవహారంపై శ్రీకాళహస్తి ఆలయ అర్చకుడిపై ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం సన్నిధి వీధిలోని రాఘవేంద్ర స్వామి మఠంలో ఈనెల 29న గురువారం హీరో శ్రీకాంత్ కుటుంబం నవగ్రహ శాంతి పూజలు చేయించుకున్నారు. ముక్కంటి ఆలయంలో పనిచేసే కొందరు అర్చకులు, వేద పండితులు శ్రీకాంత్‌కు ప్రైవేటుగా పూజలు నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే శ్రీకాళహస్తి ఆలయంలో పనిచేసే ఓ అర్చకుడు పూజలు నిర్వహించడంతో అనేక విమర్శలు వెల్లువెత్తాయి. శ్రీకాళహస్తి ఆలయ అర్చకులు బయట ఎక్కడా కూడా ఇలాంటి పూజలు చేయకూడదు అనే నిబంధనలు ఉన్నాయి. ఏ ఆలయంలో అయినా కూడా ఆ ఆలయానికే పనిచేయాలని.. అలా కాకుండా ప్రైవేటుగా ఇలాంటి పూజలు చేసినప్పుడు సదరు అర్చకులపై దేవాదాయ శాఖ చట్టం ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో శ్రీకాంత్ ఫ్యామిలీకి శ్రీకాళహస్తి అర్చకుడు ప్రత్యేకంగా పూజలు చేసిన అంశంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తడం దేవస్థానం ఈవో బాపిరెడ్డి వెంటనే స్పందించారు. ప్రత్యేక పూజలు చేసిన అర్చకుడికి మెమో ఇచ్చారు. శ్రీకాళహస్తి దేవస్థానం ప్రతిష్ట దెబ్బతినే విధంగా ప్రవర్తించినందుకు ఆలయంలో విధులు నిర్వహించిన వేద పండితులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఈవో ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలు అతిక్రమించినందుకు అర్చకుడిని ఈవో బాపిరెడ్డి విధుల నుంచి తొలగించారు. అలాగే గతంలో కూడా చాలా మంది ఇలా ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న సంఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం వల్ల అలాంటి వ్యవహారంలో మిగిలిన వారు భయంతో ఉండే అవకాశం ఉంటుందని ఈవో బాపిరెడ్డి ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు- తెలుస్తోంది.

# ఏలూరు కలెక్టరేట్‌లో నలుగిరికి కరోనా

### హోం ఐసోలేషన్‌కు ఉద్యోగులు

ఏలూరు, **మే31(జర్నలిస్ట్ వార్త):**:దేశవ్యాప్తంగా మరోసారి కరోనా పంజా విప్పుతోంది.. తెలుగు రాష్ట్రాల్లోన్రూ వరుసగా కేసుల సంఖ్య పెరుగుతూ వచ్చింది.. ఏపీలో పలు జిల్లాల్లో కరోనా పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి.. తాజాగా, ఏలూరు కలెక్టరేట్‌లో కరోనా మహమ్మారి కలకలం సృష్టించింది.. కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక సిబ్బందిలో నలుగురికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అందరికీ వైద్య బృందం కరోనా టెస్టులు నిర్వహిస్తున్నారు.. పాజిటివ్ వచ్చిన ఉద్యోగులు ప్రస్తుతం హోమ్ ఐసోలేషన్ లో ఉన్నారు. నాలుగురోజుల క్రితం శాంతినగర్ లో ఉండే ఇద్దరు వృద్ధులకు పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. వారిద్దరు గుంటూరు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటు-న్నారు.. ఇప్పుడు మరో నాలుగు కేసులు వెలుగు చూసినట్టు- అయ్యింది.. కాగా, రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కోవిడ్ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి.. అయితే, కరోనా మహమ్మారి బారిన పడకుండా.. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు..

-------------------

# దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు

### ఏడు మరణాలు నమోదు

న్యూఢిల్లీ, **మే31(జర్నలిస్ట్ వార్త):**దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు రాష్ట్రాల్లోన్రే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళలో 1,147 పాజిటీ-వ్ కేసులు నమోదు కాగా.. మహారాష్ట్రలో 424, ఢిల్లీలొ 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే..ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు.

# పూర్తిస్థాయి డీజీపీగా

## హరీష్ కుమార్ గుప్తా బాధ్యతలు స్వీకరణ.



అమరావతి మే 31: డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా శనివారం మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ దళాధిపతిగా పదవీ భాద్యతలు స్వీకరించారు. 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన హరీష్ కుమార్ గుప్తా విజిలెన్స్ %డ% ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్ పోస్టులో కొనసాగుతూ ఇన్ ఛార్జి డీజీపీ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నేడు పదవీ భాద్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా పదవీ విరమణ తేదీతో సంబంధం లేకుండా డీజీపీగా నేటి నుంచి రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. గత నాలుగు నెలలుగా ఇన్ ఛార్జి డీజీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన పోలీసుశాఖలో తనదైన ముద్ర వేశారు. ఈ ఏడాది జనవరిలో ద్వారకా తిరుమలరావు డీజీపిగా పదవీ విరమణ చేసిన తర్వాత మళ్లీ హరీష్ కుమార్ గుప్తాకే ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఇన్ ఛార్జిగా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఇవాళ్టి నుంచి హరీష్ కుమార్ గుప్తా పూర్తిస్థాయి డీజీగా వ్యవహరించనున్నారు. డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తాను పలువురు సీనియర్ పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికికట్టుబడి ఉన్నాం

### ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కృషి: భట్టి



భద్రాచలం, **మే31(జర్నలిస్ట్ వార్త):**ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యమన్నారు. వెనుకబడిన వర్గాలను దృష్టిలో పెట్టు-కునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం చేసింది. భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది. 6.70 లక్షల ఎకరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసింది. పేదలకు పంచిన భూములను వారు దున్నుకోకుండా భారాస ప్రభుత్వం అడ్డుకుంది. గిరిజనుల భూమికి సాగునీటి కోసం 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకాన్ని ప్రారంభించాం. దీనికోసం రూ.12,500 కోట్లు-కేటాయించాం. 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్‌ను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని భట్టి విక్రమార్క వివరించారు.

# 15 రోజుల పాటురెండు పూటలా రేషన్ పంపిణీ

అమరావతి, **మే31(జర్నలిస్ట్ వార్త):**

చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీని ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామని... ఇకపై నెలలో 15 రోజులపాటు రెండు పూటల అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా డిప్యూటీ- సీఎంవో కార్యాలయం ట్వీట్ చేసింది. జగన్ ప్రభుత్వంలో పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలను మూసేసి, ఇంటింటికీ అందిస్తాం అంటూ గొప్పలు చెప్పారు కానీ ఆచరించలేదని మండిపడ్డారు.రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికీ ఇవ్వడం మానేసి నెలలో ఒకటి నుంచి రెండు రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇచ్చారని పేర్కొన్నారు. ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని వెల్లడించారు. మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపిందని వివరించారు. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని తమ ప్రభుత్వం కాకినాడ, విశాఖపట్నం పోర్టుల్లో పట్టుకుందని గుర్తుచేశారు పవన్ కల్యాణ్. రేషన్ సరఫరాలో అక్రమాలను అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు.. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు.. అలాగే సాయంత్రం 4గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందజేస్తామని తెలిపారు. దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటు-ంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు. ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జనరంజకంగా అమలవుతుందని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

# మహానాడు చూశాక..

# వైసీపీలో మార్పులు తప్పవా..!



కడప **మే31(జర్నలిస్ట్ వార్త):**

కడప గడ్డపై టీడీపీ నిర్వహించిన పసుపు పండుగ మహానాడు చూశాక తమ పార్టీలోనూ మార్పులు చేయక తప్పదన్న సంకేతాలను వైసీపీ నాయకులు వెలిబుచ్చుతున్నారు. ఒక మార్పు మంచిదే అన్నట్టుగా నాయకులు గుసగుసలాడుతున్నారు. బలమైన గళం, ప్రత్యర్థులను వెంటాడడం, ప్రజలను మానసికంగా సంసిద్ధులను చేయడం వంటివి మహానాడులో స్పష్టంగా కనిపిస్తున్నాయని వైసీపీ నాయకులు చెబుతున్నారు. ఇది చాలా జోరుగా, తీవ్రంగానే జరుగుతోంది."మేం ఊహించిన దానికంటే మహానాడు బాగానే జరిగింది. మా వాళ్లు ఇప్పటికైనా తెలుసుకోవాలి. లేకపోతే ఈ ప్రచారంలో పడి మేం కొట్టుకుపోతాం," అని అనంతపురానికి చెందిన ఓ మాజీ యువ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఇది వాస్తవం. టీడీపీ మహానాడును గమనిస్తే.. ఎన్నికల ప్రభంజనం స్పష్టంగా కనిపించింది. వైసీపీ చెబుతున్నట్టు 'సూపర్ సిక్స్'ను పట్టుకుని వేలాడలేదు. వాటిపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని కూడా ఎక్కడా కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పైగా.. 'సూపర్ సిక్స్'పై మరింత బలమైన ప్రచారాన్ని చేశారు. తద్వారా మహానాడు విజృంభణ ఒకరకంగా ప్రజలకు బలమైన సంకేతాలు పంపించింది. అంతేకాదు, టీడీపీకి రెండు బలమైన కంచు కంఠాలు ఉన్నాయన్నది స్పష్టమైంది. చంద్రబాబు, ఆయన తనయుడు నారా లోకేష్ కూడా విజృంభించి ప్రసంగించారు. ప్రజల మనసులను చూరగొనే ప్రయత్నంలో తారెత్తించారు. ఏం చేశారు? ఏం చేస్తారు? అనేది పక్కన పెడితే.. బలమైన వాయిస్ వినిపించడం ద్వారా ప్రజలకు భరోసా ఇచ్చారు.ఇది టీడీపీకి వెయ్యి ఏనుగుల బలాన్ని ఇస్తోంది. బీజేపీతో జతకట్టినా, దానిని సమర్థించుకున్న తీరు.. రాష్ట్రానికి మేలు చేసేలా పనులు చేయిస్తామన్న విధానం వంటివి ప్రజలను ఆకట్టుకున్నాయి. ఇవి వైసీపీలో చర్చకు రావడం గమనార్హం అందుకే మహానాడు విఫలమైందన్న చర్చను మొదలు పెట్టాలని అనుకున్న నాయకులు కూడా వెనక్కి తగ్గారు. "మహానాడు చూశాక మాకు కూడా బలమైన గళాల అవసరం ఏర్పడిందని అనిపించింది," అని విజయవాడకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

# ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం

### అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం




హైదరాబాద్, **మే31(జర్నలిస్ట్ వార్త):**

ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లపై సర్వే పూర్తైందని తెలిపారు. స్థలాలు లేని వారు, స్థలాలు ఉన్న వారు ఇందిరమ్మ ఇల్లు అడుగుతున్నారని తెలిపారు. సన్న బియ్యం ప్రతి వ్యక్తికి ఆరు కిలోల ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక రాజీవ్ యువ వికాసం పథకానికి నగరంలో లక్షా 25 వేల దరఖాస్తులు వచ్చినట్లు- తెలిపారు. రూ. 55 కోట్లతో వాటర్ డీసిల్టింగ్ పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. జీహెచ్ఎంసీ తరపున మాన్ సూన్ టీ-మ్‌లు ఎప్పుడూ అందుబాటు-లో ఉంటున్నాయని చెప్పారు. 141 వాటర్ ల్యాగింగ్ పాయింట్లు- ఉన్నాయని.. గత పదేళ్లలో తాగునీటి కనెక్షన్లు 8 లక్షలు పెరిగినట్లు తెలిపారు. గోదావరి, కృష్ణా నీటిని తీసుకొస్తున్నామన్నారు. ఎక్కువ వాటర్ ట్యాంకర్లు బుక్ చేసుకుంటు-న్న వారు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని నోటిసులు జారీ చేసినట్లు- పేర్కొన్నారు. ఇక 300 గజాలపై ఉన్న ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిధుల సమస్య వేధిస్తున్నా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు- మంత్రి తెలిపారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### హనుమకొండ వ్యవసాయ సహాయసంచాలకులు రాజ్ కుమార్



**ధర్మసాగర్ /మే31(జర్నలిస్ట్ వార్త):**

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హనుమకొండ వ్యవసాయ సంచాలకులు రాజ్ కుమార్ అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ శనివారం తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ లో సహాయ వ్యవసాయ సంచాలకులు హనుమకొండ రాజ్ కుమార్ , వ్యవసాయ అధికారి సంతోష్, రాజేష్ ధర్మసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఎస్సై ధర్మసాగర్ బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా విత్తన స్టాక్ రిజిస్టర్ మరియు విత్తనాల నిల్వలు బిల్స్ సోర్స్ సర్టిఫికెట్స్ గోదాములు పరిశీలించారు. అదేవిధంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అదికృత డీలర్ల వద్దన రసీదు పొంది విత్తనాలను కొనుగోలు చేయాలని తెలిపా రు. నకిలీ విత్తుల సమాచారం చేరవేసే మరియు వివరాలు గోప్యంగా ఉంటాయని సమాచారాన్ని మండల వ్యవసాయ అధికారి లేదా సబ్ ఇన్స్పెక్టర్ కి తెలియజేయాలని తెలిపారు. విత్తనాలపై ఎలాంటి అనుమానాలు ఉన్న వెంటనే వ్యవసాయ అధికారులకు సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# బుమ్రా జట్టుకు అత్యంత విలువైన బౌలర్



ప్రతీసారి పక్కా ఏదో ఒక అద్భుతం చేస్తాడు ముంబయి కెప్టెన్ పాండ్య కీలక వ్యాఖ్యలు 2025 ఐపీఎల్?లో ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్- 2కు దూసుకెళ్లింది. శుక్రవారం గుజరాత్? టైటాన్స్?తో హోరాహోరీగా సాగిన ఈ హై స్కోరింగ్ మ్యాచ్?లో ముంబయిదే పైచేయి అయ్యింది. ఈ మ్యాచ్?లో ముంబయి 20 పరుగుల తేడాతో నెగ్గి, క్వాలిఫయర్ 2కు అర్హత సాధించింది. అయితే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. చేజారిపోతున్న మ్యాచ్?ను ముంబయివైపు తిప్పాడు. దీనిపై మ్యాచ్ అనంతరం కెప్టెన్ పాండ్య మాట్లాడాడు. బుమ్రా తమ జట్టుకు అత్యంత విలువైన బౌలర్? అని ప్రశంసించాడు. 228 పరుగులు చేసినప్పటికీ, మ్యాచ్?లో బుమ్రాను ఎలా ఉపయోగించుకోవాలి? ఎప్పుడెప్పుడు బౌలింగ్ చేయించాలని ఎలా ప్లాన్ చేశావంటూ పాండ్యను మ్యాచ్ తర్వాత హర్ష భోగ్లే అడిగాడు. 'బుమ్రాతో ఏయే ఓవర్ బౌలింగ్ చేయించాలని ఎలా డిసైడ్ అయ్యావ్?'అని హార్దిక్?ను భోగ్లే అడిగాడు. దానికి పాండ్య చిన్న చిరునవ్వుతో సింపుల్?గా సమాధానం ఇచ్చాడు. అది చాలా సింపుల్! ఎప్పుడైతే మ్యాచ్ మా చేతుల్లోంచి చేజారిపోతుందని అనిపిస్తుందో, వెంటనే బుమ్రాను దింపుతా. అతడు మాకు అత్యంత విలువైన ఆటగాడు. ఆటలో పరిస్థితులు కఠినంగా మారుతున్నాయంటే చాలు, అతడికి బంతినిచ్చేస్తా. అలా ఇచ్చిన ప్రతీసారి బుమ్రా పక్కా ఏదో ఒక అద్భుతం చేస్తాడు' అని బుమ్రాను మెచ్చుకున్నాడు. అలాగే బుమ్రాను ముంబయిలో ఇళ్ల (ఖరీదైన ఆటగాడు అనే అర్థంలో) ధరలతో పోల్చాడు. అయితే భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ విజయం వైపునకు సాగిపోతున్న దశలో జస్ప్రీత్ బుమ్రా ముంబయికి బ్రేక్ ఇచ్చాడు. 13 ఓవర్లు పూర్తైయ్యే సరికి గుజరాత్ 148-2 తో పటిష్ఠ స్థితిలో నిలిచింది. అప్పటికి గుజరాత్ విజయానికి 42 బంతుల్లో 81 పరుగులు కావాలి. సాయి సుదర్శన్ (77), వాషింగ్టన్ సుందర్ (47) క్రీజులో ఉండడంతో ఈజీగా గెలుస్తుందనిపించింది. కానీ, ఆ తర్వాత 14వ ఓవర్ వేయడానికి బుమ్రాకు పాండ్య బంతినిచ్చాడు. ఆ ఓవర్?లోనే మ్యాచ్ మలుపు తిరిగింది.? నాలుగో బంతికి సూపర్ యార్కర్?తో వాషింగ్టన్ సుందర్?ను క్లీన్ బౌల్డ్ చేసి, ముంబయి శిబిరంలో జోష్ నింపాడు. అంతేకాకుండా ఆ ఓవర్?లో కేవలం నాలుగు పరుగులే ఇచ్చి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాడు. ఇక కీలకమైన 18వ ఓవర్?లో 9 పరుగులు మాత్రమే ఇచ్చి గుజరాత్?ను మరిన్ని కష్టాల్లోకి నెట్టాడు. ఓవరాల్?గా బుమ్రా ఈ మ్యాచ్?లో 4 ఓవర్లకు 6.8 ఎకనమీతో 27 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టాడు.

# రోహిత్ శర్మ దెబ్బకు రషీద్ ఖాతాలో చెత్త రికార్డ్




2025 ఐపీఎల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్‌పై ముంబయి ఇండియన్స్ సూపర్ విక్టరీ కొట్టింది. ఈ విజయంతో ముంబయి క్వాలిఫయర్- 2కు దూసుకెళ్లింది. స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ (81 పరుగులు:) ఈ మ్యాచ్‌లో సూపర్ ఇన్నింగ్స్‌తో రఫ్ఫాడించాడు. గుజరాత్ బౌలర్లను ఒక్కొక్కరిగా లక్ష్యంగా చేసుకొని బౌండరీలు బాదాడు. ఈ నేపథ్యంలో స్పిన్నర్ రషీద్ ఖాన్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త రికార్డ్ మూట గట్టుకున్నాడు. అదేంటంటేఈ మ్యాచ్‌లో రషీద్ ఖాన్ తన నాలుగు ఓవర్ల స్పెల్‌లో వికెట్ లేకుండా 7.80 ఎకనమీతో 31 పరుగులు ఇచ్చుకున్నాడు. ఇందులో 9, 15వ ఓవర్లలో రషీద్ బౌలింగ్‌లో రోహిత్ శర్మ రెండు చక్కటి సిక్స్‌లు బాదాడు. 9వ ఓవర్లో స్వీప్ షాట్‌తో బంతిని స్టాండ్స్‌లోకి పంపిన రోహిత్, 15వ ఓవర్లో డీప్ మిడ్ వికెట్ మీదుగా సిక్సర్ బాదాడు. దీంతో ఈ మ్యాచ్‌లో రషీద్ రెండు సిక్స్‌లు సమర్పించుకున్నాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో సింగిల్ సీజన్‌లో అత్యధిత సిక్స్‌లు ఇచ్చిన బౌలర్‌గా రషీద్ చెత్త రికార్డ్ మూటగట్టుకున్నాడు. ఇదివరకు ఈ రికార్డ్ పేసర్ మహ్మద్ సిరాజ్‌పై ఉండేది. 2022 ఎడిషన్‌లో సిరాజ్ 31 సిక్స్‌లు ఇచ్చాడు. తాజా సీజన్‌లో రషీద్ 33 సిక్స్‌లతో సిరాజ్‌ను అధిగమించాడు. దీంతో ఐపీఎల్‌లో ఒక సీజన్‌లో అత్యధిక సిక్స్‌లు సమర్పించిన బౌలర్‌గా రషీద్ నిలిచాడు.

## ప్రీక్వార్టర్స్‌కు సినర్, గాఫ్

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో సీడెడ్ల పయనం సాఫీగా సాగుతోంది. పురుషుల టాప్‌సీడ్ సినర్, రెండోసీడ్ అల్కారజ్, మూడోసీడ్ జ్వెరెవ్, ఐదోసీడ్ డ్రేపర్, మహిళల రెండోసీడ్ కొకా గాఫ్, మూడోసీడ్ పెగులా, ఆరోసీడ్ మిర్రా ఆంద్రీవా ప్రీక్వార్టర్‌ఫైనల్లో ప్రవేశించారు. శనివారం జరిగిన సింగిల్స్ మూడో రౌండ్‌లో సినర్ 6-0, 6-1, 6-2తో లెహకాపై, జ్వెరెవ్ 6-2, 7-6 (4), 6-1తో కొబోలీపై, డ్రేపర్ 6-2, 6-4, 6-2తో ఫొనెస్కాపై, అల్కారజ్ 6-1, 6-3, 4-6, 6-4తో జుమర్‌పై నెగ్గారు. మహిళల సింగిల్స్‌లో గాఫ్ 6-1, 7-6(3)తో బౌస్కోవాను, పెగులా 3-6 6-4, 6-2తో వోంద్రొసోవాని, ఆంద్రీవా 6-3, 6-1తో పుటింట్సేవాని ఓడించారు. 10వ సీడ్ బడొసాకు 6-1, 7-5తో 17వ సీడ్ కసట్కినా షాకిచ్చింది.

**బాలాజీ జోడీ అవుట్:** పురుషుల డబుల్స్ రెండో రౌండ్‌లో శ్రీరామ్ బాలాజీ/మిగ్వెల్ రేయస్ (కెనడా) ద్వయం 3-6, 4-6తో ఇటలీ జంట సిమోన్/ఆండ్రియా చేతిలో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది.



## క్వాలిఫయర్-2 రద్దయితే ఏ జట్టు ఫైనల్‌కు చేరుతుంది?




ఐపీఎల్ 2025 క్వాలిఫయర్-2 మ్యాచ్ జూన్ 1న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య జరగనుంది. శుక్రవారం రాత్రి ముంబై ఇండియన్స్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టును 20 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్ ముల్లన్‌పూర్‌లో జరిగింది. ఇప్పుడు క్వాలిఫయర్-2లో గెలిచిన జట్టు ఫైనల్‌లో ఆర్సీబీని ఎదుర్కొంటుంది. అదే సమయంలో పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య జరిగే క్వాలిఫయర్-2 రద్దు చేయబడితే ఏ జట్టు ఫైనల్‌లో స్థానాన్ని దక్కించుకుంటుందనేది పెద్ద ప్రశ్న. ఐపీఎల్ 2025లో వర్షం కారణంగా చాలా మ్యాచ్‌లు రద్దు చేయబడ్డాయి. అటువంటి పరిస్థితిలో వర్షం లేదా ఏదైనా కారణం వల్ల క్వాలిఫయర్-2 రద్దు చేయబడితే ఏ జట్టుకు లాభం చేకూరుతుందనే ప్రశ్న ఇప్పుడు అభిమానుల మనస్సుల్లో తలెత్తుతోంది. క్వాలిఫయర్-2 మ్యాచ్ కోసం రిజర్వ్ డే ఉంది. అయితే రిజర్వ్ డే రోజున కూడా మ్యాచ్ రద్దు చేయబడితే.. పాయింట్ల పట్టికలో మంచి ర్యాంకింగ్‌లో ఉన్న జట్టు ఫైనల్‌లో చోటు దక్కించుకుంటుంది. అంటే మ్యాచ్ రద్దు చేయబడితే పంజాబ్ కింగ్స్ దాని నుంచి నేరుగా ప్రయోజనం పొందుతుంది. ఎందుకంటే లీగ్ మ్యాచ్‌లు ముగిసిన తర్వాత పంజాబ్ కింగ్స్ అత్యధికంగా 19 పాయింట్లతో టాప్-1లో నిలిచింది. అలా జరిగితే ఆ తర్వాత జూన్ 3న జరిగే ఐపీఎల్ 2025 ఫైనల్‌లో ఆర్సీబీతో తలపడుతుంది. అయితే క్వాలిఫయర్-1లో పంజాబ్ కింగ్స్ జట్టును ఓడించి ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకుంది. అయితే క్వాలిఫయర్-2 మ్యాచ్ రద్దయ్యే అవకాశం లేదు. నివేదికల ప్రకారం క్వాలిఫయర్-2 మ్యాచ్‌కు వర్షం ముప్పేమీ లేదు. మ్యాచ్ మధ్యలో వర్షం కురిసినా మ్యాచ్ ఆపివేయబడి.. మళ్లీ అక్కడి నుంచే ప్రారంభించబడుతుంది. గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 228 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 81 పరుగులు, జానీ బెయిర్‌స్టో 22 బంతుల్లో 47 పరుగులు, సూర్యకుమార్ యాదవ్ 20 బంతుల్లో 33 పరుగులు, తిలక్ వర్మ 11 బంతుల్లో 25 పరుగులు, హార్దిక్ పాండ్యా 9 బంతుల్లో 22 పరుగులు చేశారు. తర్వాత లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 208 పరుగులు మాత్రమే చేసి 20 పరుగుల తేడాతో ఓడిపోయింది.

## నిత్య బృందానికి రజతం

### ఆఖరి రోజు ఆరుఆసియా అథ్లెటిక్స్

### 24 పతకాలతో భారత్‌కు రెండోస్థానం




గుమి: ప్రతిష్ఠాత్మక ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిపలో తెలుగమ్మాయి నిత్య గంధె రజత పతకంతో మురిసింది. అయితే మరో తెలుగు అథ్లెట్ జ్యోతి యర్రాజి 200 మీటర్ల పరుగులో నిరాశ పరిచింది. ఇక..శనివారం చివరి రోజు భారత్ 3 రజతాలు, 3 కాంస్యాలతో మొత్తం ఆరు పతకాలు సొంతం చేసుకుంది. మహిళల 4.100 మీటర్ల రిలేలో హైదరాబాద్‌కు చెందిన నిత్య గంధె, అభినయ, స్నేహ, సర్బాని నందతో కూడిన భారత జట్టు 43.86 సెకన్ల టైమింగ్‌తో రేస్‌ను పూర్తి చేసి రజత పతకం కైవసం చేసుకుంది. మహిళల 200 మీటర్ల పరుగు ఫైనల్లో జ్యోతి యర్రాజి 23.47 సెకన్ల టైమింగ్‌తో ఐదో స్థానంతో సరిపెట్టుకుంది. చాంపియన్‌షిపలో ఇంతకుముందు మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో జ్యోతి స్వర్ణ పతకం గెలిచిన సంగతి తెలిసిందే. అయితే 200 మీటర్ల లోనూ పోటీపడిన నిత్య 23.90 సెకన్లతో రేస్‌ను ముగించి ఏడో స్థానంలో నిలిచింది. మహిళల ఐదు వేల మీటర్ల పరుగులో పారుల్ చౌధురి 15 నిమిషాల 15.53 సెకన్ల టైమింగ్‌తో రజత పతకం చేజిక్కించుకుంది. ఇప్పటికే 3వేల మీటర్ల స్టీపుల్ చేజ్‌లోనూ పారుల్ రజతం నెగ్గింది. పురుషుల 200 మీటర్ల పరుగులో అనిమేష్, మహిళల 800 మీటర్ల రేసులో పూజ, మహిళల 400 మీటర్ల హర్డిల్స్‌లో విద్య రామ్‌రాజ్ కాంస్య పతకాలను భారత్ ఖాతాలో చేర్చా రు. జావెలిన్ త్రోలో సచిన్ యాదవ్ 85.16 మీటర్ల దూరంతో రజత పతకం సాధించాడు. పాకిస్థాన్‌కు చెందిన పారిస్ ఒలింపిక్స్ చాంపియన్ అర్షద్ నదీమ్ (86.40 మీ.) స్వర్ణం నెగ్గాడు. ఇక..ఈ చాంపియన్‌షిపను భారత్ మొత్తం 24 పతకాలతో (8 స్వర్ణాలు, 10 రజతాలు, 6 కాంస్యాలు) ఓవరాల్‌గా రెండో స్థానంతో ముగించింది. 19 పసిడి, 9 రజత, 4 కాంస్యా లతో కలిపి మొత్తం 32 పతకాలతో చైనా అగ్రస్థానంలో నిలిచింది. 5 స్వర్ణ, 11 రజత, 12 కాంస్యాలతో ఓవరాల్‌గా 28 పతకాలు సాధించిన జపాన్‌కు రెండోస్థానం దక్కింది.

# కరుణ్ నాయర్ డబుల్ సెంచరీ..

## భారీ స్కోర్ దిశగా ఇండియా-ఏ జట్టు

**ఇండియా-ఏ, ఇంగ్లండ్ లయన్స్ మధ్య 4 రోజుల అనధికార టెస్టు మ్యాచ్**

**ఫస్ట్ బ్యాటింగ్ చేస్తున్న భారత-ఏ జట్టు భారీ స్కోర్**

**ద్విశతకంతో అదరగొట్టిన కరుణ్ నాయర్ (204)**

**సర్ఫరాజ్ (92), ధ్రువ్ జురెల్ (94)**



ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ముందు ఇండియా-ఏ జట్టు ఇంగ్లిష్ గడ్డపై సత్తా చాటుతోంది. ప్రస్తుతం ఇండియా-ఏ టీమ్, ఇంగ్లండ్ లయన్స్ మధ్య జరుగుతున్న నాలుగు రోజుల అనధికార టెస్టు మ్యాచ్ నిన్నటి నుంచి ప్రారంభమైంది. ఫస్ట్ బ్యాటింగ్ చేస్తున్న భారత-ఏ జట్టు భారీ స్కోర్ చేసింది. టీమిండియా బ్యాటర్ కరుణ్ నాయర్ డబుల్ సెంచరీ చేసి సత్తా చాటాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా-ఏ జట్టు మూడు వికెట్ల నష్టానికి 409 పరుగులు చేసింది. మొదటి రోజు సెంచరీ చేసిన కరుణ్ నాయర్, రెండో రోజు ద్విశతకం బాదాడు. తొలి రోజు ఆటముగిసే సమయానికి కరుణ్ 186, ధ్రువ్ జురెల్ 82 పరుగులతో క్రీజులో ఉన్నారు. రెండో రోజు ఆట ప్రారంభమైన కొద్ది సేపటికే కరుణ్ నాయర్ డబుల్ సెంచరీ పూర్తి చేశాడు. ద్విశతకం చేసిన తర్వాత దూకుడుగా ఆడే క్రమంలో ఔటయ్యాడు. మొత్తంగా 281 బంతులు ఆడిన కరుణ్ నాయర్ 26 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 204 పరుగులు చేశాడు. అటు వైస్ కెప్టెన్ ధ్రువ్ జురెల్ 120 బంతుల్లో 94 పరుగులు చేసి, త్రుటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. నిన్న సర్ఫరాజ్ ఖాన్ కూడా 92 రన్స్ చేసి పెవిలియన్ చేరడంతో శతకం చేజారింది. కరుణ్, సర్ఫరాజ్, జురెల్ రాణించడంతో ఇండియా-ఏ జట్టు 500 మార్క్‌ను దాటింది. డొమెస్టిక్ క్రికెట్‌లో అదరగొట్టిన కరుణ్ నాయర్ ఈ మ్యాచ్‌లోనూ రాణించడంతో బీసీసీఐ సెలక్టర్లు ఆనందంలో ఉన్నారు. ఇంగ్లండ్‌తో జరిగే ఐదు టెస్టుల సిరీస్‌కు కూడా కరుణ్ నాయర్ ఎంపికైన విషయం తెలిసిందే. టీమిండియా సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఇప్పుడు అందరి ఆశలు కరుణ్‌పైనే ఉన్నాయి.

క, ఇంగ్లండ్, భారత్ మధ్య టెస్టు సిరీస్ జూన్ 21 నుంచి ప్రారంభం కానుండగా.. అంతకు ముందే ఇండియా-ఏ జట్టు-ఇంగ్లండ్ లయన్స్ మధ్య రెండు అనధికార టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. మే 30 నుంచి జూన్ 2 వరకు ఒకటి, రెండోది జూన్ 6 నుంచి 9 వరకు జరగనుంది.

## అక్కినేని అఖిల్ వివాహం..
# సీఎం రేవంత్‌కు ఆహ్వానం



అక్కినేని ఇంట మరోసారి పెళ్లిబాజాలు మోగనున్నాయి. గతేడాది నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య-శోభితా వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆయన చిన్న కొడుకు అఖిల్ కూడా పెళ్లి చేసుకోబోతున్నారు. ప్రముఖ బిజినెస్‌మెన్ జుల్ఫీ రవ్‌డ్జీ కుమార్తె జైనబ్‌తో గతేడాది నవంబర్ 26న అఖిల్ నిశ్చితార్థం జరిగింది. జూన్ 6న అఖిల్- జైనబ్ పెళ్లి చేసుకోబోతున్నట్లు సమాచారం. దీంతో తన కుమారుడి వివాహానికి రావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డిని నాగార్జున ఆహ్వానించారు. ఈరోజు ఉదయం భార్య అమల, వియ్యంకులతో కలిసి జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయనను కలిశారు. అనంతరం అఖిల్ వెడ్డింగ్ కార్డుని ఆయనకు అందించారు. ఈ సందర్భంగా నాగార్జున దంపతులు సీఎం రేవంత్ రెడ్డితో కాసేపు ముచ్చటించారు. కాగా, అన్నపూర్ణ స్టూడియోలో అఖిల్ వివాహం జరుగుతుందని సమాచారం. ఆ తర్వాత రాజస్థాన్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

# మాస్ రాజాకి జోడీగా శంకర్ కుమార్తె!



మాస్ రవితేజ కథానాయకుడిగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ చిత్రం లాక్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రవితేజ 'మాస్ జాతర'లో నటిస్తున్నాడు. ఈ సినిమా పూర్తికాగానే పట్టాలెక్కే ప్రాజెక్ట్ కిషోర్ దే. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా రవితేజకు జోడీగా కొంత మంది పేర్లు కూడా తెర పైకి వచ్చాయి. కేతికశర్మ, మమితా బైజు, కయాదులో లోహర్ పేర్లు వినిపించాయి.

తాజాగా స్టార్ డైరెక్టర్ శంకర్ కుమార్తె అదితి శంకర్ పేరు తెరపైకి వచ్చింది. రావడమే కాదు మిగతా ముగ్గురు కంటే అదితి శంకర్ ఈ పాత్రకు పర్ఫెక్ట్ గా సూటువుతుంది. అదితిపై టెస్ట్ షూట్ చేయగా రవితేజ సరసన అన్ని రకాలుగా సెట్ అవుతుందట. దీంతో అదితి ఎంపిక అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే మమితా బైజు, కేతిక శర్మ, కయాదులపై ఇంకా లుక్ టెస్ట్ నిర్వహించలేదు. మరి అదితి నుంచి పాజిటివ్ ఇంప్రెసన్ వచ్చిన నేపథ్యంలో ఈ ముగ్గురిని కూడా లుక్ టెస్ట్ కి పిలుస్తారా? అదితి శంకర్ నే ఫైనల్ చేస్తారా? అన్నది చూడాలి.

అవకాశం వస్తే అదితి శంకర్ కి మాత్రం గొప్ప ఛాన్స్ అవుతుంది. రీసెట్ గా 'భైరవం'సినిమాతో అదితి శంకర్ టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయమైంది. 'భైరవం'లో అదితి స్క్రీన్ ప్రజెన్స్ కి మంచి మార్కులు పడ్డాయి. ఇప్పటికే తమిళ్ లో బాగానే అవకాశాలు అందుకుంటుంది. యంగ్ హీరోలకు పర్ఫెక్ట్ జోడీగా సెట్ అవుతుంది. సీనియర్ హీరోలకు ప్రమోట్ అవుతుంది. ఈ నేపథ్యంలో రవితేజ ఆఫర్ నిజమైతే? అదితి శంకర్ టాలీవుడ్ కెరీర్ లో మరో కొత్త అడుగు ముందుకు పడినట్లే. అవకాశాల పరంగా అదితి తండ్రి ఇమేజ్ తో సంబంధం లేకుండా అందుకుంటుంది.

# ప్లీజ్.. పొగ తాగకండి
## : అల్లు అర్జున్




యువతపై సినిమా హీరోల ప్రభావం ఎక్కువగా ఉంటుందనే విషయం తెలిసిందే. అందుకే వారితో ప్రకటనలు చేసేందుకు కంపెనీలు ముందుకువస్తుంటాయి. అయితే, తమ అభిమానులకు హాని చేసే వాటిని వ్యతిరేకించేవారు కొందరు మాత్రమే ఉంటారు. నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా 'ప్లీజ్.. పొగ తాగకండి' అని అల్లు అర్జున్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పోస్ట్ చేయడంపట్ల పలువురు ప్రశంసిస్తున్నారు. ఇతర నటీనటులు సైతం ఇలా పొగాకు, మద్యపానంపై అవగాహన కల్పించాలని నెటిజన్లు సూచిస్తున్నారు.

"నిప్పులా ఉండండి. పొగ తాగొద్దు. పొగ తాగకు బ్రదర్" అని బన్నీ తన ఇన్‌స్టా స్టోరీ రాసుకొచ్చారు. దీనికి 'స్మోకింగ్ కిల్స్' అనే క్యాప్షన్‌తో ఉన్న టీషర్టు ధరించి ఉన్న ఫొటోను అల్లు అర్జున్ జోడించారు. ఇదిలాఉంటే... ప్రస్తుతం ఐకాన్ స్టార్ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీతో తన తర్వాతి ప్రాజెక్ట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. జూన్‌లో చిత్రీకరణ ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ప్రాజెక్ట్ '%ూ22 ఇ ూ%6'గా పిలవబడుతున్న ఈ చిత్రం, భారతీయ విలువలతో కూడిన కథనంతో ఓ భారీ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుందని సమాచారం. ఇక, సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కించిన 'పుష్ప' సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా మారిపోయారు బన్నీ. 'పుష్ప 2' చిత్రంతో ఏకంగా ఇండియన్ సినిమా ఇండస్ట్రీ రికార్డ్ క్రియేట్ చేశారు. ఇది బాక్సాఫీస్ దగ్గర రూ.1870 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. దీంతో అల్లు అర్జున్ తర్వాతి ప్రాజెక్ట్ పై అందరిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈసారి ఎలాంటి సినిమాతో వస్తారో అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## పర్సంటేజీల సమస్య..
# వీరమల్లుకు ఏం సంబంధం?:
## ఆర్.నారాయణమూర్తి



టాలీవుడ్ లో కొద్దిరోజులుగా ఎలాంటి పరిణామాలు నెలకొన్నాయో అందరికీ తెలిసిందే. ఇప్పుడు వాటిపై నటుడు, దర్శకుడు, నిర్మాత ఆర్ నారాయణమూర్తి స్పందించారు. పర్సంటేజీల విషయం ఒక కొలిక్కి వచ్చే దశలో హరిహర వీరమల్లు మూవీకి లింక్ పెట్టడం సరికాదని తెలిపారు. పవన్ కళ్యాణ్ పై ఎవరు కుట్ర చేస్తారని ఆయన ప్రశ్నించారు."పర్సంటేజీల సమస్య ఇండస్ట్రీలో ఎన్నో ఏళ్ల నుంచి కొనసాగుతోంది. అది ఖరారు అయితే ఎంతో మేలు జరుగుతుంది. అప్పట్లో ఛాంబర్ ముందు ఆందోళనలు చేశాం. కానీ పరిష్కారం లభించలేదు. ఆ తర్వాత ఇండస్ట్రీ పెద్దలను కలిశాం. కానీ ఇంకా సమస్య పరిష్కారం కాలేదు. ఎంతో మందికి ఇప్పటికే విజ్ఞప్తి చేశాం" అని తెలిపారు."ఇప్పుడు పర్సంటేజీ విషయం కొలిక్కి వచ్చే దశలో హరిహర వీరమల్లు మూవీకి లింక్ పెట్టడం సరికాదు. అసలు సమస్యకు మూవీకి ఏం సంబంధం ఉంది? సమస్యను పక్కదోవ పట్టించారు. పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి అలాంటి ప్రకటన రావడం సమంజసంగా లేదు. చర్చలకు పిలిస్తే పవన్ పై గౌరవం మరింత పెరిగేది" అని అన్నారు."పరిశ్రమ పెద్దలను సీఎం చంద్రబాబు నాయుడు గారిని కలవాలని చెప్పడంలో తప్పులేదు. కానీ అసలు సమస్యను పక్కదారి పట్టించవద్దు. హరిహర వీరమల్లు కోసమే జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేస్తున్నారనేది పూర్తిగా అబద్ధం. పర్సంటేజ్ ఫిక్స్ అయితే అందరికీ మేలు. నా లాంటి నిర్మాతలకు కూడా మేలే" అని తెలిపారు."కార్పొరేట్ పద్ధతులకు వంత పాడితే సింగిల్ స్క్రీన్లు ఏమవ్వాలి? ఆలయాల్లాంటి థియేటర్స్ ఇప్పుడు మ్యారేజ్ ఫంక్షన్ హాళ్లు గా మారుతున్నాయి. కాబట్టి పర్సంటేజీని బతికించి నా లాంటి నిర్మాతలను కాపాడాలి" అని కోరారు. ఆ తర్వాత సినిమా టికెట్ రేట్ల పెంపు విషయంపై మాట్లాడారు. వినోదం ఖరీదుగా మారిందని అన్నారు.'రేట్ల పెంపు విషయంలో ప్రేక్షకులకు, ఇండస్ట్రీకి ఎక్కువ నష్టం వస్తుంది. పెద్ద బడ్జెట్ తో సినిమాలు తీయండి. కానీ దాన్ని ప్రజలపై రుద్దితే నష్టమే. హాలీవుడ్ లో వందల కోట్లతో సినిమాలు తీస్తున్నారని, కానీ ధరలు పెంచడం లేదు. ఏదేమైనా సినిమా బాగుంటే ఆడియన్స్ కచ్చితంగా వస్తారు. టికెట్ ధరలు పెంచడం వల్ల అభిమానులే వాళ్ల హీరోల సినిమాలు చూడని పరిస్థితులు వచ్చాయి" అని నారాయణమూర్తి అభిప్రాయపడ్డారు.

# 'దండోరా' మూవీతో నటిగా ఎంట్రీ ఇస్తున్న సింగర్ అదితి భావరాజు



లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌ను స్థాపించి తొలి చిత్రం 'కలర్‌ఫోటో'తో అందరి దృష్టిని ఆకర్షించిన డైనమిక్ ప్రొడ్యూసర్ రవీంద్ర బెనర్జీ ముప్పనేని.. ఆ తర్వాత 'బెదురులంక 2012' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పుడు 'దండోరా' మూవీతో వస్తున్నారు. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో రూపొందుతోన్న'దండోరా'లో బలమైన ప్రేమ కథాంశంతో పాటు కఠినమైన నిజాలను, సమాజంలో కొనసాగుతోన్న సామాజిక దుష్ప్రవర్తనను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య తదితరులు ప్రధాన పాత్రల్లో మెప్పించనున్నారు.

అలాగే, టాలెంటెడ్ సింగర్ అదితి భావరాజు నటిగా ఈ చిత్రంతో సిల్వర్ స్క్రీన్‌పై ఎంట్రీ ఇస్తున్నారు. ఎన్నో చార్ట్ బస్టర్ సాంగ్స్‌ను ఆలపించిన అదితి..'దండోరా' చిత్రంతో వెండి తెరపై మెరవనున్నారు. ఆమె ఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించనున్నారు. 'దండోరా' మూవీ ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పలు కీలక షెడ్యూల్స్‌ను పూర్తి చేశారు. ఇటీవల విడుదలైన మూవీ ఫస్ట్ బీట్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. దీంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే రోజుల్లో సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన విశేషాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్నఈ సినిమాకు మార్క్ కె.రాబిన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రాఫర్‌గా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా, క్రాంతి ప్రియం ఆర్ట్ డైరెక్టర్‌గా, రేఖా బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు. ఎడ్వర్డ్ స్టీవెన్‌సన్ పెరెజి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కొండారు వెంకటేశ్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

# రెమ్యునరేషన్ వల్లే నో చెప్పా



రెబల్ స్టార్ ప్రభాస్, ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబోలో 'స్పిరిట్' అనే సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. అయితే, ఈ మూవీలో మొదట దీపిక పదుకొణెని హీరోయిన్‌గా అనుకున్న సందీప్ రెడ్డి.. ఆ తర్వాత ఆమెను తీసేశారు. దీపిక అనేక కండిషన్లు పెట్టడం వల్లే ఆమెను సందీప్ పక్కన పెట్టారనే వార్తలొచ్చాయి. తాజాగా దీపిక స్థానంలోకి యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రీని తీసుకున్న సంగతి తెలిసిందే. దీనికి ప్రతి చర్యగా ఆమె పీఆర్ టీం స్పిరిట్ స్టోరీని లీక్ చేసినట్లు సమాచారం. దీంతో దీపిక పదుకొణె, ఆమె పీఆర్ టీమ్‌పై సందీప్ రెడ్డి వంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'డర్టీ పీఆర్ గేమ్స్' అంటూ 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) వేదికగా ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దీంతో గత కొద్ది రోజులుగా దీపిక పేరు నెట్టింట మారుమ్రోగిపోతుంది. ఈ క్రమంలో తాజాగా దీపిక ఓ ఇంటర్వ్యూలో స్పిరిట్ నుంచి తప్పుకోవడానికి గల కారణమేంటో చెప్పారు. ఆమె మాట్లాడుతూ... "ఇటీవల ఓ దర్శకుడు నన్ను కలిసి స్టోరీ చెప్పారు. స్టోరీ చాలా బాగా నచ్చింది. కానీ, రెమ్యునరేషన్ గురించి చర్చ వచ్చినప్పుడు ఇంత చార్జ్ చేస్తా అని అన్నాను. దానికి వారు ఒప్పుకోలేదు. అందుకే నేను వారికి నో చెప్పాను. నా ట్రాక్ రికార్డ్ నాకు తెలుసు. అందుకే ఆ సినిమాకి నేను ఒప్పుకోలేదు" అని దీపిక చెప్పుకొచ్చారు. ఇదిలాఉంటే.. ఇప్పుడు ఈ బాలీవుడ్ ముద్దుగుమ్మ అట్లీ- అల్లు అర్జున్ కాంబోలో రానున్న భారీ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా ఎంపికైనట్టు తెలుస్తోంది. దీపిక ఈ మధ్య 'కల్కి' చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు బన్నీతో జతకట్టనున్నారు.